విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 6, ఫిబ్రవరి 2024 | 8 పేజీలు

జోన్-4 పరిధిలో కౌన్సెలింగ్

విశాలాంధ్ర -కడప : జోన్-4 పరిధిలో ఎం ఎల్ హెచ్ పి ఉద్యోగాలకు సోమవారం కౌన్సిలింగ్ జరిగిందని ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రత్నకుమారి తెలిపారు .వారు విశాలాంధ్రతో మాట్లాడుతూ కడప నగరంలోని మద్రాస్ రోడ్ లోని మున్సిపల్ స్టేడియం పక్కన ఐఎంఎ హాల్ నందు 55 మంది ఎంఎల్ హెచ్ పి లకు కౌన్సిలింగ్ నిర్వహించగా 35 మంది కౌన్సెలింగ్ లో పాల్గొని ఆర్డర్ కాపీలు తీసుకొన్నారు. ఈ కౌన్సెలింగ్ ఎంపిక ప్రక్రియ ప్రకారం సోమవారం వీరందరికి కౌన్సిలింగ్ నిర్వహించి ఆర్డర్ కాపిలిచ్చారన్నారు. ఈ కౌన్సిలింగ్ కు హాజరయ్యే ఎంపికైన

-4లో

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: బాధ్యతగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు... ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఎస్డిసి శ్రీలేఖలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం మరియు అధికారులపై ప్రజలలో నమ్మకం పెరగాలంటే జగనన్నకు చెపుదాం అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో వేగవంతంగా పరిష్కరించాలి. నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం అత్యంత కీలకం. రీఓపెన్ కాకుండా అర్జీలకు పరిష్కారం చూపించాలి. పెండింగ్ ఉన్న అర్జీలను అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. మరో రెండు మూడు వారాలు

-2లో

2024 ఎన్నికల్లో గెలిచేదేవరు.!

- రాజంపేట రాజకీయం రసవత్తం
- వైసీపీ వర్సెస్ టిడిపి
- 2014లో టిడిపి, 2019లోవైసీపీ విజయం
- ముచ్చటగా మూడోసారి పోటీకి సిద్ధం
- ఉత్కంత భరితంగా రాజంపేట నియోజకవర్గం

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్ర రాజకీయాలనే శాసించే రాజంపేట నియోజకవర్గంలో 2024లో జరిగే ఎన్నికలు ఉత్కంత భరితంగా మారనున్నాయి. 1982 నుంచి రాజంపేటలో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ అధికారంలోకి వస్తుందనే నమ్మకం ప్రజల్లో బలంగా నాటుకు పోయింది. ఇటువంటి తరుణంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రం లో రాజకీయ పార్టీలు ముందస్తు ప్రణాళికలతో వేడివేడిగా ప్రయాణం చేస్తున్నాయి. పాలక పక్షం వైసీపీ, ప్రతిపక్షం టిడీపీ, జనసేన, మరోపక్క కాంగ్రెస్ పార్టీ ఈ మధ్యనే వైయస్సార్ కుమార్తె షర్మిలను రంగంలోకి దించడంతో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. అందులో భాగంగానే ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలో రోజురోజుకు రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. రెండవ కువైట్ గా పిలవబడే రాజంపేట నియోజకవర్గంలో దాదాపుగా 2,30 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నట్లు సమాచారం.తాజాగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్న ఓటర్ల జాబితా ప్రకారం నియోజకవర్గంలో మహిళా ఓటర్లు అత్యధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాజకీయ పార్టీలు మాత్రం తమ విధి విధానం లేని మేనిఫెస్టోలను సోషల్ మీడియా ద్వారా అధికారం లోకి వచ్చేందుకు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళు న్నారు. 2014 ఫిబ్రవరిలో రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విశ్వాసం కోల్పోయారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని ప్రజలు టిడిపిని గెలిపించారు. 2014 ఎన్నికల్లో రాజంపేట నియోజకవర్గం నుండి టిడిపి తరపున మేడా మల్లికార్జున రెడ్డి పోటీ చేసి వైసిపి అభ్యర్థిపై గెలుపొందాడు. 2019 ఎన్నికల్లో టిడిపి నుండి మేడా మల్లికార్జున రెడ్డి వైసీపీలోకి వెళ్లి వైసీపీ తరపున పోటీ చేసి టిడిపి అభ్యర్థి పై గెలుపొందాడు. ఇటువంటి నేపథ్యంలో ముచ్చటిగా మూడోసారి జరిగే ఎన్నికలు రాజంపేటలో ఉత్కంఠను రేపుతున్నాయి. ఇప్పటికే అధికార పార్టీ వైసిపి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడంతో నియోజకవర్గంలో విస్తృతంగా కార్యకర్తలతో, నాయకులతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నారు. అయితే టిడిపి, జనసేన పొత్తులో భాగంగా అభ్యర్థి ఎంపికపై కసరత్తు చేస్తున్నారు.

మూడోసారి పోటీకి సిద్ధమవుతున్న ప్రధాన పార్టీలు : రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి పాలన గత నాలుగు సంవత్సరాలుగా సంక్షేమం పైన దృష్టి సారించి ప్రతి కుటుంబానికి

-2లో

రాజీనామాతో వైస్ చైర్మన్ తిరుగుబాటు

అదే బాటలో మరో ముగ్గురు కౌన్సిలర్లు- గంటల పాటు నడిచిన హైడ్రామా

ఎమ్మెల్యే జోక్యంతో సద్దుమనిగిన అసంతృప్తి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్ల పురపాలిక సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. సాక్షాత్తు రెండవ వైస్ చైర్మన్ వర్రా చంద్రకళ తన రాజీనామా లేఖను సమావేశంలోనే కమీషనర్ రామకృష్ణకు అందజేసి వెంటనే ఆమోదించాలని కోరడంతో సమావేశం కొద్దిసేపు అట్టుడికింది. చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి వారిస్తున్నప్పటికీ చంద్రకళ శాంతించక సమావేశపు హాలు నుండి బయటకు వచ్చారు. ఈమెకు 1,3 వార్డుల కౌన్సిలర్లు, ఆయా వార్డుల పర్యవేక్షకులు మోపూరి థెరీసా,భాస్కర్, మోపూరి ప్రశాంత్, వర్రా డేవిడ్ సంఘీభావం తెలిపారు.వీరు విలేకరులతో మాట్లాడుతూ తాము ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో ప్రజల మధ్యకు వెళ్లలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పురపాలిక యంత్రాంగం రూ. లక్షల్లో ప్రజాధనాన్ని రకరకాల పేరుతో బిల్లులు మంజూరు చేసుకుంటూ స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ కోసం శ్రమించిన వారికి కాకుండా అవుట్‌సోర్సింగ్ విధానంలో ఎవరినో ఎలా నియమించుకుంటారని వారు ప్రశ్నించారు. పురపాలికలో కొంతమందికి మాత్రమే యంత్రాంగం పనులు చేసి పెట్టడం, దళితులమన్న భావనతో తమను నిర్లక్ష్యం చేయడం జరుగుతోందని వారు ఆరోపించారు. తుదకు సమావేశపు అజెండా ప్రతులను సైతం అప్పటికప్పుడు అందజేయడం జరుగుతోందని గుర్తుచేశారు. తన రాజీనామాను ఆమోదించని పక్షంలో ఉన్నతాధికారుల వద్దకు వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని వైస్ చైర్మన్ చంద్రకళ స్పష్టం చేశారు. అంతకుముందు 20వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ ఆలీ అధికారుల దొంగ బిల్లుల నమోదుకు నిరసనగా సమావేశంలో నేలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. కౌన్సిలర్ నాగిరెడ్డి, ఎరికల్‌రెడ్డిలు కూడా ఆలీకి మద్దతు పలికి అధికారుల తీరును తప్పుపడుతూ ధ్వజమెత్తారు. చైర్మన్, కమీషనర్ పదే పదే నచ్చజెప్పేందుకు ప్రయత్నించడం కనిపించింది. ఓ దశలో కొంతమంది సభ్యులు ప్రశ్నల వర్షం కురిపిస్తూ ఒకరిద్దరికి మాత్రమే అధిక ప్రాధాన్యత లభిస్తోందని వాపోయారు. పార్టీలో కూడా

-2లో

ప్రభుత్వ జాగా...వేసేయ్ పాగా!

- పేట్రేగిపోతున్న ఆక్రమణదారులు
- రాత్రికి రాత్రే వెలస్తున్న పునాదులు
- అంతా విఆర్వో కనుసన్నల్లోనే

విశాలాంధ్ర-గాలివీడు: ప్రభుత్వ జాగా కన్పిస్తే చాలు కొందరు అక్రమార్కులు పాగా వేస్తున్నారు.గాలివీడు మండల పరిధిలోని గుర్రాలమిట్ట వద్ద లక్షల విలువచేసే ప్రభుత్వ భూమి ఇప్పటికే అన్యాక్రాంతమైంది. రోజురోజుకూ ప్రభుత్వ భూములు కబ్జాకోరుల చేతుల్లోకి వెళ్తున్న అధికారులు మాత్రం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.చర్యలు తీసుకోవాల్సిన వీఆర్వో అక్రమార్కులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వ భూములను అక్రమంగా పొజిషన్ సర్టిఫికెట్ల రూపంలో దారాదత్తం చెయ్యడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు?.దీంతో సర్వత్రా రెవెన్యూ అధికారుల తీరుపై విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని గుర్రాలమిట్ట వద్ద గుట్టమీద సర్వే నంబర్ 2286 లో దాదాపు 70 సెంట్ల ప్రభుత్వ భూమిని గతంలో కొందరు యంత్రాల సాయంతో చదును చేసి

-2లో

ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

విశాలాంధ్ర-కడప : బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ(అడ్మిన్) లోసారి సుధాకర్ పోలీసు అధికారులను ఆదేశం చారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం లోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్.ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్ 'స్పందన' కార్యక్రమంలో బాధితులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైమ్ బారిన పడ్డ బాధితులు ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీస్ అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అయన సూచించారు. ప్రజలకు సైబర్ క్రైమ్ కు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్ లైన్ వెబ్ సైట్ ద్వారా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో మరియు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయొచ్చని ప్రజలకు అదనపు ఎస్.పి(అడ్మిన్) సూచించారు.

గుండెపోటుతో ఎన్ఎస్ఎల్ ఉద్యోగి మృతి

విశాలాంధ్ర- పులివెందుల: గుండె పోటుతో ఎన్ఎస్ఎల్ ఉద్యోగి మృతి చెందిన సంఘటన పులి వెందుల పట్టణం లో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే,, ఎన్ఎస్ఎల్ కంపెనీ లో డీజీఎమ్గా పనిచేస్తున్న నాగరాజుకు ఆదివారం రాత్రి సుమారు రెండు గంటల ప్రాంతంలో హఠాత్తుగా చాతి నొప్పి వచ్చింది. దీంతో వైద్య చికిత్స కోసం స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్యం పర్వాలేదని వైద్యులు చెప్పడంతో నాగరాజు తిరిగి ఎన్ఎస్ఎల్ కంపెనీలోకి డ్యూటీ వెళ్లారు. తిరిగి నాగరాజుకు మరోమారు చాతినొప్పి రావడం తో మళ్లీ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ ఆరోగ్య పరిస్థితి విషమించ డంతో ప్రైవేటు ఆస్పత్రిలో నాగరాజు మృతి చెందినట్లు సహచర ఉద్యోగులు వెల్లడించారు. అందరిని కలుపుకుని పోయే నాగరాజు హఠాత్మరణం ఉద్యోగులను కలచివేసింది.

ఆశ్రమవాసులకు అన్నదానం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలోని రాజీవ్నగర్ లో గల మదర్థెరిసా ఆశ్రమంలో ఆశ్రమ వాసులకు సోమవారం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. వేంపల్లెకు చెందిన హనుమాన్ ఆటో ఫైనాన్స్ మేనేజర్ చాగలేటి వెంకటేష్ తన కుమార్తె వెన్నెలలక్ష్మి పుట్టినరోజును పురస్కరించుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వెంకటేష్బాబు మాట్లాడుతూ తన కుమార్తె పుట్టినరోజు వేడకలను ఆశ్రమంలో నిర్వహించడం ఎంతో సంతోషం గా ఉందన్నారు. ప్రతి ఏటా కుమార్తె పుట్టినరోజును పురస్కరించుకుని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ఈశ్వరయ్య, విజయభాస్కర్ (బుజ్జి), మాస్ ఓబుల్ రెడ్డి, మునీర్, విశ్వ నాథరెడ్డి, ప్రభు, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

స్నేహితం సేవా సమితి సేవలు అభినందనీయం



విశాలాంధ్ర- పులివెందుల:పట్టణంలో విశిష్ట సేవలం దిస్తు స్నేహితఅమృతహస్తం సేవా సమితి అభినందనీయమని ప్రధానో పాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్), బాకరాపురం, నగరిగుట్ట ప్రాంతాలల్లోని విద్యార్థులకు స్నేహితఅమృతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్ టెక్నీషియన్లు సురేష్, సంపత్కుమార్, జగన్నాథ్ల సహకారంతో రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు ఎంతో అవసరమన్నారు. ఇలాంటి సామాజిక సేవలు అందిస్తున్న సేవా సమితి అధ్యక్షుడు రాజుతో పాటు ల్యాబ్ టెక్నీషియన్లను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది.

కాంగ్రెస్ వైపు మహిళల చూపు

విశాలాంధ్ర- పులివెందుల: రాష్ట్రంలో అత్యధిక శాతం మహిళలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ కమిటీ సభ్యుడు కేతిరెడ్డి తిరుపాల్రెడ్డి అన్నారు. ఏపీ పీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు, మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల పట్టణం లోని పలు ప్రాంతాలల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ఆరు సూత్రాలే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలంరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. అప్పుడు టీడీపీ, ఇప్పుడు వైసీపీ రెండు ప్రభుత్వాలు విభజన అంశాలను నెరవేర్చడం తో ఘోరంగా విఫలమయ్యాయన్నారు. దీంతో ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టాలన్న యోచనలో ప్రజలు ఉన్నారన్నారు. రూ.3లక్షల వరకు రుణమాఫీ, రూ.500లకే వంట గ్యాస్ సిలిండరు, ప్రతిపేద కుటుంబానికి నెలకు రూ.6వేల చొప్పున ఆర్థికసాయం, అదే విధంగా ఏపీకి ప్రత్యేకహోదా, కడపకు ఉక్కు పరిశ్రమ వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తారన్నారు. అలాగే షర్మిలారెడ్డి, తులసిరెడ్డిల ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

..కృషి చేయండి

(మొదటి పేజీ తరువాయి) మాత్రమే జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది. ఆ తర్వాత ఎప్పుడైనా ఎన్నికల కోడ్ రావచ్చు. ఈ రెండు మూడు వారాలు కూడా ప్రజల సమస్యలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి బాధ్యతగా వాటి పరిష్కారానికి కృషి చేయాలి. రెవెన్యూ డివిజన్, మండలాలలో కూడా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని పటిష్టంగా ప్రాధాన్యతతో నిర్వహించాలని డివిజన్ మరియు మండల అధికారులను ఆదేశించారు. అలాగే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో మాత్రమే కాకుండా.. ఏదైనా సమస్యతో ప్రజలు కార్యాలయాలకు వచ్చినపుడు వారి నుంచి సమస్యను ఓపికగా సావధానంగా ఆలకించాలి. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపకుండా పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

నూతన తాసిల్దారుగా ఇన్బునాథన్

విశాలాంధ్ర రాజంపేట: రాజంపేట నూతన తాసిల్దారుగా ఇన్బునాథన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు ఇక్కడ తాసిల్దారుగా పనిచేస్తున్న ఎం.వి సుబ్రహ్మణ్యం రెడ్డి చిత్తూరు జిల్లా పుంగనూరుకు బదిలీ కావడంతో చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు తాసిల్దార్ గా పనిచేస్తున్న ఇన్బునాథన్ రాజంపేటకు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం వివిధ కార్యకలాపాలపై కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ కు కార్యాలయ డిప్యూటీ తాసిల్దార్, ఆర్ఐ రాజేష్ వీఆర్వోలు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రభుత్వ జాగా...వేసేయ్ పాగా!

(మొదటి పేజీ తరువాయి) ఆక్రమించారు.ఇదే విషయంపై స్థానికులు పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు చూసి చూడనట్లు వ్యవహరించడంతో రాత్రికి రాత్రే అక్కడ పునాదుల నిర్మాణం జరిగిపోయాయి.ఈ వ్యవహారమంతా కూడా స్థానిక వీఆర్వో ప్రోద్భలంతోనే జరుగుతోందని స్థానికులు చర్చించుకుంటున్నారు.. ఒక్కో ఇంటి స్థలానికి రూ.50 వేల నుంచి 1 లక్ష రూపాయల వరకూ సదరు వీఆర్వో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండాల్సిన రెవెన్యూ అధికారులు ప్రలోభాలకు లొగ్గి కంచే చేను మేసిందన్న చందంగా వ్యవహరించడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది.ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ చూపి అక్రమ పునాదులను తొలగించి ప్రభుత్వ భూములకు రక్షణగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చెయ్యాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

విచారించి చర్యలు తీసుకుంటాం-తిమ్మారెడ్డి,డిప్యూటీ తాసీల్దార్: ప్రభుత్వ భూముల ఆక్రమణపై వెంటనే సంఘటన స్థలానికి ఆర్.ఐ బాలాజీని పంపించి సత్వర చర్యలు చేపడతాము. మా సిబ్బందిలో ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లు నిరూపనైతే ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటాము.

రాజీనామాతో వైస్ చైర్మన్ తిరుగుబాటు

(మొదటి పేజీ తరువాయి) వారికే ప్రాధాన్యత దక్కుతోందని దుయ్యపట్టారు. ఈ అంశంపై అధినాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందని లేనిపక్షంలో పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందని గుర్తుచేశారు. సమావేశం ఆసాంతం అజెండాలోని అంశాలపై కాకుండా అధికారుల అవినీతిపైనే సభ్యులు ధ్వజమెత్తడం గమనార్హం. ఎర్రగుంట్ల పురపాలికలో జరుగుతున్న వ్యవహారాలపై రీజనల్ డైరెక్టర్ కార్యాలయం దృష్టి సారించాలని పలువురు సభ్యులు సభలో పదేపదే ప్రస్తావించడం విశేషం.

గంటల పాటు నడచిన హైడ్రామా: పురపాలిక కౌన్సిలర్లు ముగ్గురు రాజీనామా చేశారంటూ సోషల్ మీడియాలో క్షణాల్లో వార్త దావనంలా వ్యాపించడంతో ఉలిక్కిపడ్డ వైసీపీ అధినాయకులు వెనువెంటనే దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. స్థానిక పార్టీ కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే డా.సుధీర్రెడ్డి అసమ్మతి సభ్యులను పిలిపించుకొని చర్చించడం ద్వారా హైడ్రామాకు తెరపడింది. అంతకుముందు మీడియా ఎదుట తమ ఆక్రందన, ఆవేదనలను బలంగా వినిపించిన సభ్యులు ఎమ్మెల్యేతో చర్చల అనంతరం మెత్తబడడం పట్టణంలో చర్చకు దారితీసింది. ఎమ్మెల్యే వారిని ఎలా బుజ్జగించారో తెలియదు గానీ తీవ్ర గందరగోళం చివరకు టీకప్పులో తుఫాన్లా అసమ్మతి చల్లారడం కొసమెరుపు. సమావేశంలో మేనేజర్ పుల్లయ్య, ఆర్ఓ గంగిరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మధుకుమార్, ఏఈ సురేష్, అకౌంటెంట్ రమేష్, వైస్ చైర్మన్లు జైబున్నిసా, చంద్రకళ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎంపీ దరఖాస్తులు స్వీకరించిన చీకటి చార్లెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ రాజంపేట, కోడూరు అసెంబ్లీ స్థానానికి మరియు రాజంపేట పార్లమెంటు స్థానానికి దరఖాస్తులను సమర్పించారు. 2009 నుంచి కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తూ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీగా, జిల్లా సేవాదళ్ చైర్మన్గా, 2017 లో పిసిసి సభ్యునిగా, 2018 జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్గా అనేక పదవులతో కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన చీకటి చార్లెస్కు అధిష్టానము అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

బస్షెల్టర్ ప్రారంభం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధి మెయిన్ బజార్ గర్ల్స్ హైస్కూల్ ఎదురుగా ప్రధాన రహదారిలో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్ను సోమవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మూలె హర్ష వర్ధన్రెడ్డి ప్రారంభించారు. ప్రయాణీకులు, ముఖ్యంగా విద్యార్థినీలకు ఈ బస్షెల్టర్ ద్వారా సౌకర్యం కలుగుతుంది. కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్యులతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాహసీల్దార్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండల తాహసీల్దార్గా సౌజన్య లక్ష్మీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె అనంతపురం జిల్లా పరిగి మండలం నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలను లక్ష్యాలను నెరవేర్చడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తానన్నారు.

2024 ఎన్నికల్లో గెలిచేదెవరు..!

(మొదటి పేజీ తరువాయి) ఏదో విధంగా నగదు రూపంలో చెల్లించింది.కార్యకర్తలకు, నాయకులకు ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఈ వాస్తవాన్ని గుర్తించిన టిడిపి శ్రేణులు జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, కార్యదర్శి లోకేష్, ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు గత రెండు సంవత్సరాలుగా విస్తృతమైనటువంటి ఆలోచనతో, పర్యటనలతో ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు. గెలుపు గుర్రాల కోసం ఎదురు చూస్తున్నటువంటి టిడిపి శ్రేణులు ఎలాగైనా విజయం సాధించాలని, ఎప్పటికప్పుడు పదునైన ఆలోచనలతో కార్యకర్తల్లో, నాయకుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. ఇటువంటి నేపథ్యంలో 2024లో రాజంపేట నియోజకవర్గంలో జరిగే ఎన్నికలు రసవత్తరంగా మారుతాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కమలాపురం తహసిల్దార్‌గా సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - కమలాపురం : ఎన్నికల తరుణంలో ప్రభుత్వాల ఆదేశాల మేరకు తాసిల్దార్ బదిలీ ప్రక్రియల భాగంగా కమలాపురం నూతన తహసిల్దార్‌గా సోమవారం సుబ్రహ్మణ్యం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందే నూతన తహసిల్దార్ సుబ్రహ్మణ్యం మండల పరిధిలోని పలు పోలింగ్ బూతులను పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ పని చేసిన తహసిల్దార్‌ని సరస్వతి ఇతర జిల్లాకు బదిలీ అయ్యారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అన్నమయ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని హంగు ఆర్భాటంగా ప్రచారాలు చేస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి ఇల్లు కాదు ఊర్లు నిర్మిస్తున్నామని ప్రచారాలు చేస్తున్నారు తప్ప నిజమైన పేదలకు ఆ ఊర్లలో ఎందుకు స్థలం మంజూరు చేయలేకపోతున్నారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అర్హులైన పేదలందరికీ నివాస స్థలాలు మంజూరు చేయాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కి స్పందన కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి అరుణ, సుబ్బమ్మ, మహిళా సమాఖ్య పట్టణ నాయకురాలు సాదాకున్ నసీబ్ జాన్, స్వప్న, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వైవియు పిజి కళాశాల వైస్ ప్రిన్సిపల్‌గా ఆచార్య షావలిఖాన్

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ , చీఫ్ సూపరింటెండెంట్ ఆఫ్ ఎక్స్ టర్నల్ ఎగ్జామినేషన్, అదనపు చీఫ్ వార్డెన్‌గా ఆచార్య పి.ఎస్ షా వల్లి ఖాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వృక్ష శాస్త్ర శాఖ ఆచార్యులుగా పని చేస్తున్న ఆచార్య షావలి ఖాన్ ఇదివరకు కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ గా, దూర విద్యా కేంద్రం వ్యవస్థాపక సంచాలకులుగా, అకడమిక్ అఫైర్స్ డీన్ గా పనిచేశారు. విశ్వవిద్యాలయ పీజీ కళాశాల ప్రధానాచార్యులు ఎస్. రఘునాథరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆచార్యులు వి.పద్మ, రమాదేవి, వినోదిని, డా.సునీత, డా.సుమిత్ర, డా.పార్వతి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

వేమారెడ్డికి బెస్ట్ డబ్ల్యు డైరెక్టర్ పురస్కారం



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తిరుపతి వారు నిర్వహించిన 2024 ఫిలిం అవార్డుల కార్యక్రమంలో మన కడపకు చెందిన సినీ దర్శకుడు యు.హేమారెడ్డి ని ఎపి04 రామాపురం చిత్రానికి దర్శకత్వం వహించినందుకు గాను బెస్ట్ డెబ్యూట్ డైరెక్టర్ అవార్డు వరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీసిన తొలి చిత్రానికే ఇలా ఈ పురస్కారం అందుకోవడం తనకి ఎంతో ఆత్మ స్థైర్యాన్నిస్తుందని, ఇలాంటి మరిన్ని చిత్రాలు తీసేందుకు తోడ్పడుతుందని ఆనందం వ్యక్తం చేశాడు. ఎన్నో కష్టాలు పడి తన ఇప్పుడు ఈ చిత్రం తీశానని,తన ఈ సుదీర్ఘ ప్రయాణంలో ప్రతి విషయంలోనూ తనకు సపోర్ట్ గా ఉన్నందుకు తన అమ్మకి అన్నయ్యకి కృతజ్ఞతలు తెలియజేశాను. అంతేకాకుండా ప్రతి విషయంలోనూ తన వెనకుండి నడిపించిన తన గురువు ఎస్వి శివారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపా అన్నారు.ఎపి04రామాపురం చిత్రం తీసేందుకు తోడ్పడిన నిర్మాత రామిరెడ్డి కి మరియు తన బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తనకు అందిన ఈ పురస్కారాన్ని తన తండ్రి కి అంకితం ఇచ్చానన్నారు.

అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

సర్పంచ్‌ల ఛలో అసెంబ్లీని నిర్వహిస్తాం

చలో అసెంబ్లీకి రెండు రోజులు ముందే సర్పంచ‌ల అక్రమ అరెస్టులు దారుణం

విశాలాంధ్ర-గాలివీడు: మా గ్రామాల అభివృద్ధి కోసం, మా గ్రామీణ ప్రజల, సర్పంచ్ల న్యాయబద్ధమైన 16 డిమాండ్లను పరిష్కరించమని కోరుతూ 6న చలో అసెంబ్లీకి పంచాయతీ రాజ్ ఛాంబర్, సర్పంచ్ల సంఘాలు పిలుపునిచ్చిన విషయం విదితమే. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ ప్రభుత్వం పోలీసులను ఉసి కలిపి సర్పంచులను గృహనిర్బంధాలు చేయడం అన్యాయమని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి పూలు కుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. ఆయనను సోమవారం పోలీసులు ముందస్తుగా గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"చలో అసెంబ్లీకి" రెండు రోజుల ముందు నుంచే నిన్న సాయంత్రం నుంచే మా సర్పంచుల సంఘం, పంచాయతీ రాజ్ చాంబర్ల నాయకులను 13 జిల్లాల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లలో పెట్టినదని, మా అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్‌ని కూడా నిన్న రాత్రి నుంచ చుట్టుముట్టి నిర్బంధించి నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ దమన నీతిని, నియంతృత్వాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాలకు, పోలీసులకు మేము భయపడేది లేదు. సర్పంచ్ల తడాఖాను ఈ ప్రభుత్వానికి రుచి చూపించి తగిన బుద్ధి చెబుతామన్నారు. ఎన్ని పోలీస్ నిర్బంధాలు ఎదురైనా వాటన్నింటిని ఎదుర్కొని అధిగమించి రేపటి చలో అసెంబ్లీకి హాజరు కావాల్సిందిగా రాష్ట్రంలోని సర్పంచులకు పిలుపుని స్తున్నామని తెలిపారు.

చంద్రబాబు తోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర -మైలవరం : మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తోనే అభివృద్ధి సాధ్యపడుతుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సతీమణి జ్యోతి,తల్లి సరస్వతి తెలిపారు. సోమవారం మండలంలోని బి . జంగాలపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నేతలు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ మోహన్ రెడ్డి పేద మధ్యతరగతి వారిని నిరుద్యోగులను తీవ్ర ఇబ్బందిపాలు చేశారని ఆరోపించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తన భర్త భూపేష్ రెడ్డి ఎమ్మెల్యేగా గాలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు సూర్య పెద్ది రాజు యాదవ్,కొండయ్య యాదవ్, పాపిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి, దోడియం మల్లెల రవీంద్ర రెడ్డి, రెగడిపల్లె నారాయణ రెడ్డి, యశోద, సరస్వతి, దస్తగిరమ్మ, శీలమ్మ, రాణి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్, గోపాల్, కృష్ణయ్య, హుసేన్, సంజీవ రాయుడు, శ్రీను శ్రీను, చెన్న రాయుడు, కొండారెడ్డి, సంజీవకర్ణ, నాగయ్య, భాస్కర్, మహమ్మద్, పాములేటి, పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు

వైసిపి రీజినల్ జోనల్ కోఆర్డినేటర్ ఎంకే రత్నకుమారి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా గురించి కడప టిడిపి ఇన్చార్జి మాధవి మాట్లాడే నైతిక హక్కు లేదనివైఎస్సార్ సీపీ రీజనల్ జోనల్ కోఆర్డినేటర్ ఎంకే రత్నకుమారి అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని టీడీపీ కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమితులైన మాధవి తొలుత నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమం గురించి ఏమి తెలియని మాధవి తొలుత వాటి గురించి తెలుసుకోవాలని సూచించారు. 2014తోపాటు అంతకు ముందు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు జిల్లాతోపాటు కడప నగరానికి ఏమి చేశారో తెలియజేయాలన్నారు. కడప నియోజకవర్గంలో ఎంతమంది కలిసి వచ్చిన అంజద్ బాషకు ఎదురులేదని, రానున్న ఎన్నికల్లో ప్రజలకు ఆయన బ్రహ్మరథం పడుతూ లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకునేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. మురోసారి అంజద్‌బాష పట్ల అనుచితంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు. ఈ విషయంగా శ్రీనివాసులురెడ్డి తమ సతీమణిని అదుపులో ఉంచుకోవాలని సూచించారు.

భారతవాణి' నిఘంటువు శోధనలో

చోటు దక్కించుకున్న 'రాయలసీమ యాస-భాష'

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సహాయ పరిశోధకులుగా పనిచేస్తున్న డా.చింతకుంట శివారెడ్డి రచించిన 'రాయలసీమ యాస-భాష' మాండలిక పదకోశానికి భారతప్రభుత్వం ఆధ్వర్యంలోని 'సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజస్' నిర్వహింపబడుతున్న 'భారతవాణి' ఆన్‌లైన్ నిఘంటు శోధనలో స్థానం దక్కినట్లు రచయిత తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాయలసీమ మాండలిక పదాలు 'భారత వాణి' వెబ్‌సైట్, యాప్ ల ద్వారా ప్రపంచంలోని ఏ ప్రాంతం నుండైనా అర్థాలు తెలుసుకోవచ్చునని రచయిత అన్నారు. ఇంత గొప్ప అవకాశాన్ని కల్పించిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ అధికారులు డా.ఎల్.ఆర్.ప్రేమ్‌కుమార్, గౌతమ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కులసచివులు ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య, భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి. రామప్రసాదరెడ్డి, గ్రంథాలయ సిబ్బంది చింతకుంట శివారెడ్డిని అభినందించారు.

బిజెపి ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల కేంద్రంలోని బస్ షెల్టర్ వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 250 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. రాజంపేట నియోజవర్గ స్థాయిలో రాజంపేటలోని అన్ని మండల కేంద్రాలలో రెండు రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇన్చార్జి వెంకటరామ రాజు పేర్కొన్నారు,రాష్ట్ర బిజెపి కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని అందులో భాగంగా సోమవారం సుండుపల్లి మండల కేంద్రంలో జరిగే వారపు సంత సందర్భంగా బస్సు షెల్టర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో బస్సులకు వెళ్లేవారు సంతకు వచ్చే వారితోపాటు అనాథ లకు 250 మంది కి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇన్చార్జి వెంకటరామరాజు బీజేవైఎం రాష్ట్ర నాయకులు కొండూరు లోకేష్ కుమార్ రాజు జిల్లా యువ మోర్చా కార్యదర్శి మండల యువ నాయకులు వంశీ రాజు మరియు మండల నాయకులు హాజరయ్యారు.

ఆహార సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఆహార సంరక్షణ , ఫుడ్ ప్రాసెసింగ్ ఫైడే పై అవగాహన నైపుణ్యం కలిగి ఉండాలని కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి వెంకటేశ్వర బేకరీ నందు విద్యార్థులకు ఫుడ్ ప్రాసెసింగ్ పై ఫుడ్ ప్రాసెసింగ్ సభ్యురాలు వీర పద్మజ అవగాహన ఎఎండి రెస్టారెంట్లో ఆంధ్ర భోజనం తయారీ, కాంటినెంటల్, తందూరి, బిర్యానీ వంటి తయారీ ల పై విద్యార్థుల అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులకు అవగాహన కల్పించడంతో వారిలోని నైపుణ్యాలతో వారికి మంచి అవకాశాలు కల్పించవచ్చని ఒకేషనల్ ప్రొఫెసర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షర్మిల ఇంద్రజ రాధ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : స్థానిక పోరుమామిళ్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలైన ఉర్దూ మరియు గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలో చదువు తున్న బాల బాలికలు 663 మందికి పోరు మామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి, చిత్తా దంపతులు ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధులు జి.శ్రీకాంత్ రెడ్డి, ఎల్. ప్రసాద్ రెడ్డి విద్యార్థులకు అంద జేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామీ ణ ప్రాంత పేద పిల్లలకు కొంత చేయూతనివ్వాలనే ఉద్దేశం తో ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామ న్నారు. వీటితోపాటు సంస్థ ద్వారా అనేక విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశా లల ప్రధానోపా ధ్యాయు లు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయు లు విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మేము సంసిద్ధం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజలు జగన్మోహన్ రెడ్డి ని వైసీపీ నాయకులను ఇంటికి పంపించే దుకు సిద్ధమ య్యారని అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకునేకి సంసిద్ధమయ్యారని అన్నారు. తెలుగుదేశం పార్టీ నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య అన్నారు . సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. పాదయాత్రలో ఎన్నో అమలు కాని హామీలు మద్యం నిషేధం సిపిఎస్ రద్దు రాజధానిగా అమరావతిని కొడతాను పోలవరం పూర్తి చేస్తాను విశాఖ రైల్వే జోన్ తెస్తాను వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరుణ ఆపకపోవడం ప్రతి సంవత్సరం జనవరి నెల నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాను అని ప్రజలను అన్నారు .ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో డ్రామాలు కోడి కత్తి శీను ను జైలుకు పరిమితం చేయడం దళితులను కల్వర పరుస్తుందన్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం అమ్మను చెల్లిని బావను వాడుకొని బయటికి నెట్టి వేయడం ప్రజలందరికీ తెలిసినవారు .నా ఎస్సీ నా ఎస్టీలు నా బీసీలు నా మైనార్టీలు అని అంటూ వారి భూములు లాక్కొని వారిపైనే మీ వాళ్లతో దాడులు దౌర్జన్యాలు చంపించడం ప్రజలు గుర్తుపెట్టుకుంటా రన్నారు . సిబిఐ లాంటి గొప్ప సంస్థల ని బెదిరిస్తూ మూడు రాజధానులు అంటూ ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తూ ఈరోజు ఎలక్షన్స్ వస్తున్నాయి కాబట్టి పోలీసుల వాలంటరీల సహకారంతో ప్రజలను బెదిరిస్తూ మీటింగులకు తెచ్చుకొని వారితో నాకు మీరు తప్ప ఎవరూ లేరు కాబట్టి నన్ను మళ్ళీ గెలిపించండి అని వారికి మాయమాట చెప్పే ప్రయత్నం చేస్తున్నాడు అన్నా రు .ప్రజలు నిన్ను ఇంటికి పంపించే కి సిద్ధమయ్యారు మాకు అధికారమిచ్చేకి సంసిద్ధమయ్యారన్నారు.

జోన్-4 పరిధిలో కౌన్సిలింగ్

(మొదటి పేజీ తరువాయి) అభ్యర్థులకు సంబంధించిన ఒరిజినల్ ధ్రువపత్రాలను పరిశీలించి ఉద్యోగ ఎంపిక ప్రక్రియ జరిగిందన్నారు.ఈ కౌన్సెలింగ్ లో ఎలాంటి ఆరోపణలకు తావులేకుండా సమర్థ వంతంగా కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ రీజినల్ పరిధిలో కడప, అన్నమయ్య , కర్నూలు ,చిత్తూరు, తిరుపతి, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్ లు గోపాల్ రెడ్డి,వెంకట సుబ్బమ్మ,సీనియర్ అసిస్టెంట్లు వై.అతావుల్ల, బత్తినయ్య, వనిష,రవికుమార్, రాఘవేంద్ర, బాబూరావు, సతీష్,ఆర్జేడీ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పంచముఖ వ్యూహంతో మేము సైతం ఎన్నికలకు సిద్ధం:తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: పంచముఖ వ్యూహం తో మేము సైతం ఎన్నికలకు సిద్ధమని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాబోవు ఎన్నికల కదనరంగంలో అవసరమైన అస్త్రాల ను సంధిస్తామన్నారు. కేంద్ర వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతామన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కూడా ప్రజాక్షేత్రంలో వివరిస్తా మన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు విశదీకరి స్తామన్నారు. వాటిపై లోతుగా అవగాహన కూడా కల్పిస్తామ న్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏమి చేస్తామనే విషయాలను ప్రజలకు విపులంగా వెల్లడిస్తామన్నారు. పార్టీని సంస్థాగతంగా పటిష్టంచేయడమే పంచముఖ వ్యూహంతో ముందుకు సాగుతామన్నారు. అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం దేశాన్ని అప్పులమయంగా మార్చిందన్నారు. తొమ్మిదేళ్ల పాలనతో 115 లక్షల కోట్ల రూపాయలు అప్పుచేసిందన్నారు. ప్రభుత్వ రంగ ఆస్తులను అమ్మేందుకు మోదీ ప్రభుత్వం కంకణంకట్టుకుందన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో దేశానికి కాంగ్రెస్ సేవలు చారిత్రక అవసరమన్నారు. అటు మోదీ ఇటు జగన్ ప్రభుత్వ హయాంలో నిత్యావసరాల ధరలు, పెట్రో, డీజిల్, వంటగ్యాస్ సిలెండరు ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకు పెరిగాయన్నారు. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న మేనిఫెస్టో కడు అద్భుతంగా ఉందన్నారు. ముఖ్యంగా ఆరు సూత్రాల అమలుకు అత్యంత ప్రాధాన్యతనిస్తామన్నారు. రూ.3లక్షల వరకు రుణమాఫీ, రూ.500లకే వంట గ్యాస్ సిలెండరు, ప్రతి పేద కుటుం బానికి నెలకు రూ.6వేల ఆర్థికసాయంతో పాటు ఏపీకి ప్రత్యేకహోదా, పోలవరం నిర్మాణ బాధ్యత, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు బుందేల్‌కండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజీ, కడపకు ఉక్కు పరిశ్రమ వంటి అంశాలకు తొలి ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. కర్నాటక, తెలంగాణలో ఇచ్చిన హామీలను విజయవంతంగా నెరవేరుస్తున్నారని తెలిపారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ గాలి బలంగా వీస్తోందన్నారు. దేశంలోనూ రాష్ట్రంలో మోదీ, జగన్ పాలన వల్ల ప్రజలు విసిగి వేసారిపోయరన్నారు. ఇలాంటి స్థితిలో ప్రజలు కూడా మార్పుకోరుకుంటున్నారని వెల్లడించారు. కావున రానున్న ఎన్నికల్లో దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ విజయం సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

సుండుపల్లె తాసిల్దార్‌గా షేక్ జరీనా

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల నూతన తాసిల్దార్ గా షేక్ జరీనా సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో భాగంగా సత్యవేడులో విధులు నిర్వహిస్తున్న షేక్ జరీనా బదిలీపై మండలానికి రావడం జరిగింది. సందర్భంగా విఆర్వోలు రవి శంకర్ విజయలక్ష్మి, మహబూబ్బాషా, పెద్ద బసయ్య, అల్లాభకుష్ లు విశ్వగుచ్చంతో స్వాగతం పలికారు.

చదిపిరాళ్ళలో ఇంటింటికీ టిడిపి కార్యక్రమం

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని చదిపిరాళ్ళ గ్రామంలో సోమవారం సాయంత్రం ఇంటిం టికీ బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీటిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులుపుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం ప్రవేశపెట్టిన మేనిఫెస్టబుల్ వాటిపై ఆ వార్డు ప్రజలకు వివరించారు. అంతకుముందే వార్డులోని సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి వార్డుతోపాటు గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని చంద్రన్న ప్రవేశపెట్టిన పథకాలు పై వివరించారు మహిళలను ఆర్థికంగానూ భరోసా కల్పించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం పథకాల ప్రవేశపెట్టిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి. నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి, జంపాల నరసింహారెడ్డి, చాపాడు ప్రభాకర్ రెడ్డి, దాది రామయ్య తెలుగు యువత అధ్యక్షుడు. పుత్తా ఎల్లారెడ్డి కంకర సుబ్బారెడ్డి సబి రెడ్డి కరీం బీసీ యాదవ్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మేరియన్ ప్రసాద్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాబు పాలన రాష్ట్రానికి అవసరం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చంద్రబాబు పాలన రాష్ట్రానికి అవసర మని తెలుగుయువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జియాఉద్దీన్ అన్నారు. సోమ వారం కడప నగరంలోని 29 వ డివిజన్ నందు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కడప అసెంబ్లీ ఇంచార్జ్ రెడ్డెప్పగారి మాధవి రెడ్డి ఆదేశాను సారం నగరం లో గడపగడపకు తిరుగుతూ కరపత్రా లు పంచుతూ చంద్ర బాబు ఆవశ్యకత గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వ హించామన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియా ఉద్దీన్, 29 వ డివిజన్ నాయకులు అబ్దుల్ మాలిక్, ఖాజా, ఇమ్రాన్, షేక్ షా,ముఖ్తార్, భాజాబాష, నూరుద్దీన్, నజీర్, హుస్సేన్, పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎంపిపి భూమిపూజ

విశాలాంధ్ర రైల్వేకోడూరు : నియోజకవర్గం పుల్లంపేట మండలంలోని పుల్లంపేట పంచాయితీ పరిధిలోని రెండవ వీధి నాగలపురి గట్టు,మూడవ వీధి పార్వతీపు రం, బుధారపు సతీష్ ఇంటి నుంచి శీపాల ఉమామహేష్ ఇంటి వరకు,గుంటి కొండ య్య స్వామి వీధి,కొమ్మూరు వీధి,లచ్చింపల్లి వీధి తదితర ప్రాంతాల్లో పుల్లంపేట పంచా యితీ నిధులు 20 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు నిర్మాణం కొరకు సోమవారం పుల్లంపేట మండల అధ్యక్షులు ముద్దా వెంకటసుబ్బారెడి (బాబుల్ రెడ్డి) భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పార్థసారథి, సర్పంచ్ అకేపాటి శ్రీనివాసులురెడ్డి, జెడ్పి టిసి గీతా రామనాథం, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, సొసైటీ ఛైర్మన్ రంగారెడ్డి,దొంప్లోపల్లి సర్పం చ్ మణి,టి కమ్మపల్లి ఎంపిటిసి చంగయ్య మరియు వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలు వార్డు మెంబర్లు తదితరులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఆర్.శ్రీనివాసుల రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ కౌన్సిలర్, టీడీపీ సీనియర్ నాయకులు సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో 32వ వార్డులో ఏర్పాటుచేసిన నూతన తెలుగుదేశం పార్టీ కార్యాల యాన్ని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసుల రెడ్డి(వాసు), మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి, టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డిలు ప్రారంభించారు. టీడీపీ నాయకులు శ్రీనివాసుల రెడ్డికు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గాంధీ రోడ్డు నుండి పెద్ద ఎత్తున టీడీపీ నాయకు లు, కార్యకర్తలు మహిళలతో కలిసి భారీ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం మీదుగా వసంతపేటలో ఏర్పాటుచేసిన టీడీపీ నూతన కార్యాలయం వరకు చేరుకుంది. ఈ సంధర్భంగా పోలీస్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసుల రెడ్డి(వాసు) మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభించడం శు భపరిణామం అని తాము కూడ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. వైకాపా పాలనలో ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని, తమకు ఒక్క సారి అవకాశం కల్పించాలని, జిల్లాలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం వచ్చిందని మెజార్టీ సీట్లు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధిలో కనీసం 5శాతం అభివృద్ధి కూడ జరగలేదని, పెరిగిన నిత్యావసరాల ధరలతో ప్రజలు విసిగిపోయాయని అన్నారు. 40ఏళ్లుగా జిల్లాలో వైఎస్సార్ కుటుంబాన్ని ఆశీర్వదిస్తున్న జిల్లాలో అభివృద్ధి శూన్యం అన్నారు. వైసిపి నాయకులు అధికారం చేపట్టినాటి నుండి అవినీతి, అక్రమాలకు పాల్ప డుతున్నారని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జిల్లాకు చేసింది ఏమీలేదని అన్నారు. సీట్ల విశయమై త్వరలో అధికారిక ప్రకటన వెలువడుతుందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జాతీయ రహదారులు, రైలు మార్గాలు, స్టీల్ ప్లాంట్ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ కార్యాలయం ఏర్పాటుచేసిన మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డిని అభినందించారు. ప్రజలకు, నాయకులకు అందుబాటులో ఉండా వారి సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే, ఆయన బావమరిది చేస్తున్న అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామని అన్నారు. వైసీపీ కౌన్సిలర్లు అసహనంతో ఉన్నారని అన్నారు. ప్రొద్దుటూరులో టీడీపీ జెండా ఎగురవేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డి మాట్లాడుతూ ప్రజల మద్దతు ప్రవీణ్‌కే ఉందని, రాబోయే ఎన్నికల్లో ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించుకుం దామని అన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలు తీర్చేందుకే తాను కార్యాలయం ప్రారంభించామని, వైసీపీ అగడాలను ప్రజలకు ఎండగడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు వైఎస్ జబీవుల్లా, టీడీపి జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, బీసీ నాయకులు తాటి శ్రీనివాసులు యాదవ్, బోడే బాబుల్‌రెడ్డి టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

రక్షణ ఇనుప దిమ్మెలను ఢీ కొన్న లారీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని టోల్ గేట్ వద్ద ఉన్న స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహానికి చుట్టూ ఏర్పాటు చేసిన రక్షణ ఇనుప దిమ్మెలను సోమవారం సాయంత్రం రాజంపేట వైపు వెలుతున్న లారీ అదుపు తప్పి ఢీకొన్నది. పెను ప్రమా దం తప్పింది.దీంతో కొద్ది సేపు ట్రాఫిక్ జామ్ అయింది.వెంటనే అర్బన్ సిఐ.టి బాబు అధ్వర్యంలో పోలీసులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను క్రమబద్దీకరించారు.వైసిపి నాయకులు కోడూరు మేజర్ గ్రామ పం చాయితీ ఉపసర్పంచ్ తోట శివసాయి, వైసి పి కార్యకర్తలు నాయకులు రాజశేఖరరెడ్డి విగ్రహం వద్దకు చేరుకున్నారు.

మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావాలి

విశాలాంధ్ర-పులివెందుల: రాష్ట్ర వ్యాప్తంగా జగన్ మరో సారి ముఖ్య మంత్రి కావాల ని కోరుకుంటున్నట్లు వైసీపీ మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. పట్టణ పరిధిలోని ఉలిమెల్ల గ్రామ సచివాలయ పరిధిలో సోమవారం నిర్వహిం చిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఆయన గడప గడపకు వివరించారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తెస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆ ప్రాంత వాసులకు ఆయన హామీనిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ సుపరి పాలన వల్ల రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన అన్ని రకాల పథకాలకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష ఆదరణ లభించిందన్నారు. అద్భుత పాలన చూసిన తర్వాత జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలంగా ఉందన్నారు. ప్రజల ఆకాంక్ష తప్పక నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్ర మంలో సచివాలయ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి మోదీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-వేంపల్లె: ఈ పదేళ్ల కాలంలో ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికి వివరిస్తా మని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఇందుకు ఈ నెల 8,19,11వ తేదీలల్లో పల్లెపల్లెకు పోదాం అను కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా తాము కూడా బిజెపి తరుపున పల్లెకుపో దాం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నా మన్నారు. ప్రధాని మోదీ పదేళ్ల కాలంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు విశదీకరిస్తామన్నారు. కేంద్రం పథకాల వల్ల లబ్ధిదారులను కలుసుకుంటామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మోదీ సంక్షేమ పథకాలు మంచి ఫలితాలు అందిస్తాయన్నారు. రాష్ట్రంతో పాటు దేశం అభివృద్ధి చెందాలం టే బిజెపి వంటి ప్రభుత్వాలు అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబరు రామచంద్రారెడ్డి, అసెంబ్లీ కన్వీనరు తేరా మహేశ్వరరెడ్డి, జిలా& ఉపాధ్యక్షులు సుష్మ, మండలశాఖ అధ్యక్షుడు సునీల్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా కార్యదర్శి మునగల చంద్ర, మహేష్‌రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివకుమార్ పాల్గొన్నారు.

అతికారి దినేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో భారీ చేరికలు

విశాలాంధ్ర-కడప: రాజం పేట నియోజ కవర్గ ఒంటిమిట్ట మండలం కోనరాజు పల్లి లోని గ్రామ పెద్దలు చిన్నసుబ్బయ్య, కదిరయ్య, గురువయ్య, మహిళలు నాగలక్ష్మి, కదిరమ్మ, సుప్రజ, యువత వెంకటసుబ్బయ్య, సతీష్, గిరి, గంగాధర్, మరియు 75 కుటుంబాలు దాదాపు 250 మంది గ్రామస్తులు మరియు మహిళలు రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికి ఆయన జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మొదట గ్రామస్తులు అందరూ అతికారి దినేష్ బ్యాండ్ బాజాలతో సాదర స్వాగతం పలికి శాలువ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అతికారి దినేష్ మాట్లాడుతూ కోనరాజు పల్లె గ్రామస్తులంతా జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించే రోజు ల దగ్గరలోనే ఉన్నాయని ,పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పని చేసి జనసేన టిడిపి పార్టీలను బలపరిచి ప్రభుత్వ స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల వీర మహిళ శ్రీమతి వరలక్ష్మి, కొట్టె శ్రీహరి, పోలిశెట్టి శ్రీనివాసులు, గుగ్గిళ్ళ నాగార్జున, ఉపేంద్ర, మస్తాన్ రాయల్, నేతి వెంకటేష్, రత్నం, గుగ్గిల వెంకటేష్, సుబ్బయ్య, రమణ, సతీష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

అదనపు ఎస్పీ లోసారి సుధాకర్‌కు ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఇటీవల అదనపు ఎస్పీగా కడపకు బదిలీ అయిన ప్రముఖకవి లోసారి సుధాకర్ ను వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో సోమ వారం పోలీసు గెస్ట్‌హౌస్ నందు అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, ఉపా ధ్యక్షులు డా.చింతకుంట శివారెడ్డి, కార్యవర్గ సభ్యులు డా.వెల్లాల వెంకటేశ్వరాచారి తదితరులు కలసి ఆత్మీ యంగా సత్కరించారు. ఈ సందర్భంగా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడు తూ సుధాకర్ పోలీసుశాఖలో గొప్ప పాలనాదక్షునిగా, సాహిత్యరంగంలో అద్వితీయకవిగా విశేష సేవలంది స్తున్నారన్నారు. గత ఏడాది డిసెంబర్‌లో నిర్వహించిన 'మహాసభలు' గురించి చర్చించినట్లు తెలియజేశారు. భవిష్యత్‌లో సంఘం నిర్వహించే పలు కార్యక్రమాల్లో భాగస్వాములు కావలసిందిగా కోరినట్లు తెలిపారు. రచయితల సంఘం ఉపాధ్యక్షులు డా.చింత కుంట శివారెడ్డి మాట్లాడు తూ లోసారి సుధాకర్ రచిం చిన 'మైనపు బొమ్మలు' కవితా సంపుటి యోగి వేమన విశ్వవిద్యాల యంతోపాటు పలు ఇతర విశ్వవిద్యాల యాల్లో పాఠ్యాంశంగా ఉండడం హర్షణీయమన్నారు. కవి అయిన పోలీసుఅధికారి అదనపు ఎస్పీ హోదాలో కడపలో ఉండడం సాహితీ వేత్తలకు మరింత ప్రోత్సా హాన్ని కలిగించే అంశమ న్నారు.ఇటీవల 'రాయలసీమ నాటకరంగ వికాసం' పుస్తకానికి నంది పురస్కారాన్ని అందుకొన్న ఆచార్య మూల మల్లికార్జునరెడ్డిని అదనపు ఎస్పీ లోసారి సుధా కర్ ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా.వెల్లాల వెంకటేశ్వరాచారి లోసారి సుధాకర్‌పై రాసిన అభినందన పద్యాలను ప్రముఖ నటుడు వలసిగాండ్ల సుబ్బరాయుడు గానం చేసి వినిపించారు. రచయిత జార్జి, నటుడు రామయ్య పాల్గొన్నారు.

అన్నప్రసాదం మహాపుణ్యకార్యం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆకలైన వారికి అన్నం పెట్టడం దాహమైన వారికి నీళ్లివ్వడం పరమ పుణ్య కార్యక్రమమని ఒంటిమిట్ట మండలం సీనియర్ జర్న లిస్టు సూర్య విలేకరి మోదగల నరసింహు లు అన్నారు. ఈ సృష్టిలో అన్ని జీవులకు ఆకలైన వారికి అన్నం, దాహమైన వారికి నీరు ఇచ్చేంత పుణ్య కార్యక్రమం సీనియర్ జర్నలిస్టు సూర్య విలేకరి మోదగల నరసిం హులు అన్నారు. సోమవారం ఒంటిమిట్ట మండలం లోని కాశీవిశ్వేశ్వర దేవాలయం నందు వారి తల్లి గారైన కీ.శే. మోదగల శేషమ్మ, వారి తండ్రి కీ.శే.మోదగల గంగయ్య జ్ఞాపకార్థం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ అన్నప్రసాదానికి మండలంలోని పెద్ద ఎత్తున భక్తులు పర్యాటకులు, యాచకులు, బాటసారులు, వాహనచోద కులు అన్నప్రసాదం ఆరగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సృష్టి లో ప్రతి ఒక జీవికి ఆకలి దప్పిక రెండు ఉంటా యని అది తీర్చడం మానవునికి మంచి పని అని ప్రతి ఒక వ్యక్తి ఇలాంటి సన్మార్గాలు అవలంబిం చుకోవాలని ఆయన సూచిం చారు. అలాగే పక్షులు, గోవులకు కూడా దాహం తీర్చేం దుకు వేసవి కాలంలో అక్కడక్కడ నీటి తొట్లు ఏర్పాటు చేయాలని ఆయన భక్తులకు సూచిం చారు. ఇలాంటి కార్యక్ర మాలు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి పేదలకు ప్రకృతి ఆహారమైన రాగి సంగటి, సెనక్కాయల పచ్చడి తో మనిషి ఆరోగ్యంగా ఉంటాడని ఎలాంటి జబ్బు రాదని బలమైన శక్తివంతుడు అవుతా దని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు బాలరాజు శివరాజు, సీనియర్ జర్నలిస్టు పత్తిశీను, శివాలయం ధర్మకర్త గుండ్రాతి మహేశ్వర య్య, వంట మాస్టర్ రమ ణ, సాలాబాద్ జనార్దన్‌రెడ్డి, నర్వకాటపల్లె సుబ్బారెడ్డి, చెర్లోపల్లె మదన్‌రెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

108లో ప్రసవం ..తల్లి బిడ్డ క్షేమం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరు మామిళ్ల మండ లం మంగన పల్లి గ్రామానికి చెందిన స్వప్న కు సోమవారం పురి టి నొప్పు లు రావడంతో కుటుంబ సభ్యులు 108 కు ఫోన్ చెశారు. 108 సిబ్బంది అంబు లెన్స్ తో స్వప్న ఇంటికి చేరుకొని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మగ బిడ్డకు జన్మ నిచ్చింది. ఈమెకు మూడో సంతానము. పురిటి నొప్పులు పడుతున్న మహిళ ప్రసవిం చడానికి ఈఎంటి రాజా పైలట్ వెంకట సుబ్బయ్య తగిన చర్యలు తీసుకున్నారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-వీరబల్లి : వీరబల్లి మండల ఇంచార్జ్ ఎంపీడీవోగా రామచంద్రారెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంపీడీవో గా పనిచేస్తున్న మల్లేశ్వరి బదిలీ మీద కర్నూలు జిల్లాకు వెళ్లినట్లు ఆమె తెలిపారు. ఆమె స్థానంలో మండలంలో ఈ ఓపిఆర్‌డి గా పనిచేస్తున్న రామచంద్రారెడ్డిని నియమించినట్లు ఆమె చెప్పారు ఆయనకు తన పదవీ బాధ్యతలు అప్పజెప్పి రిలీవై వెళ్లారు ఈ కార్యక్రమం ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతిన వ్యవసాయ కూలీలు

విశాలాంధ్ర-బద్వేలు : గోపవరం మండలం లోని పలు గ్రామాలలో ఇల్లు నిరుపేదలు సంవత్స రాల తరబడి రెవిన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకొని ఎదురుచూసినప్పటికీ ఏ ఒక్కరికి ఇంటి పట్టాలు మంజూరు చేసిన దాఖలాలు లేవని అందుకే కడుపు మండిన వ్యవసాయ కూలీలు ఏర్రదండుగా కదిలి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం పిపి కుంట వద్ద ఉన్న సర్వేనెంబర్ 15 57 నందు ప్రభుత్వ భూమిలో భూ పోరాటం నిర్వహించి ఎర్రజెండాలు పాతినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే వ్యవసాయ పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఒక్కొక్క కుటుంబంలో ఇద్దరు ముగ్గురు చొప్పున పిల్లలు కలిగి ఆర్థిక భారం పడుతున్న సందర్భంలో కనీసం ఉండటానికి ఇల్లు కూడా లేకపోవడం బాధాకరమని ప్రభుత్వాలు మారుతున్న వ్యవసాయ కూలీల బ్రతుకులు మారడం లేదని రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో కేవలం ఒకటిన్నర సెంటు స్థలం ఇస్తే ఒకే కుటుంబంలో తల్లి తండ్రి మరో పెళ్లి అయిన ఇద్దరు పిల్లలు ఏ విధంగా జీవనం సాగిస్తారని కొత్తగా పెళ్లయిన వారికి సరైన రేషన్ కార్డ్ ఆధార్ కార్డు లేక ఉన్నారని కేవలం తండ్రి పేరుతోనే పట్టా పొంది ఒకే చోట జీవనం సాగించే అనేక కుటుంబాల వారు రెవిన్యూ అధికారులకు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఫలితం లేకపోవడంతో భూ పోరాట మార్గాన్ని ఎంచుకున్నారని అయితే కడుపు మండిన రెవెన్యూ పోలీస్ అధికారులు ఆ భూమిలో నుంచి పేద ప్రజలను ఖాళీ చేయమని హుకుం జారీ చేయడం సిగ్గుచేటని నిజంగా రెవిన్యూ అధికారులకు చిత్తశుద్ధి ఉంటే ఆ ప్రభుత్వ భూమిలో ఏర్పాటుచేసిన ఎయిర్టెల్ టవర్ ను తొలగించాలని గోపవరం మండలం లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను అప్పనంగా అధికార పార్టీ నాయకులు కబ్జా చేస్తే బినామీ పేర్లతో పట్టాలు పొందుతే కళ్ళుండి కబోది లాగా మారిన రెవెన్యూ అధికారులు పేదవాడు రెండు సెట్ల ఇంటి స్థలం కోసం ప్రభుత్వ భూమిలో అడుగుపెడితే బాధగా ఉందని ఎందుకంటే ఆ ప్రభుత్వ భూమి జాతీయ రహదారికి దగ్గరగా ఉంది కాబట్టి ఆ భూమి అధికార పార్టీ నాయకులకు కట్టబెడితే అధిక మొత్తంలో సొమ్ము చేసుకోవచ్చని దుర్మార్గపు ఆలోచన ఉందన్నారు ఈ సర్వే నంబర్లు ఇప్పటికే జగనన్న లేఅవుట్ అని చెబుతున్నప్పటికీ కేవలం 11 ఇల్లు మాత్రమే నిర్మించాలని వాటిలో ఒకటి కూడా కాపురం లేవని పిట్టగూడులా ఉన్న ఈ రూములలోకి ఎవరు కాపురం వస్తారని అందుకే ప్రస్తుతం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలు చేస్తున్న పోరాటానికి అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలు మద్దతు సహకారం అందించాలని ఆయన కోరారు. ఇప్పటివరకు ఈ ప్రభుత్వ భూమిలో కేవలం ఎర్రజెండాలు మాత్రమే పాతామని ఒక వారం లోపు పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయకపోతే అక్కడే పూరి గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తామని ఆయన హెచ్చరించారు కొత్తగా వస్తున్న రెవిన్యూ అధికారులు కూడా త్వరగా వచ్చిన ఈ సమస్యను పరిష్కారం చేయాలని లేకుంటే మండలంలో నియోజకవర్గ వ్యాప్తంగా రెవిన్యూ అధికారులు భూములను అధికార పార్టీ నాయకులు ఏ విధంగా కొల్లగొట్టారో వాటిని ఏ విధంగా మీరు కాపాడలేకపోయారు బాహ్య ప్రపంచానికి ఆధారాలతో చూపిస్తామని ఆయన హెచ్చరించారు. భూ పోరాటాలు చేస్తే పోలీసులు రెవిన్యూ కలిసి ఆగ మేఘాల పైన పేదల వద్దకు వచ్చారే మరి మండలంలో పెద్ద ఎత్తున కబ్జాలు జరుగుతున్న ఆక్రమణలు జరుగుతున్న పట్టించుకున్న పాపాన పోలేదని వ్యవసాయ కూలీలకు అండగా తోడుగా నీడగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నిలుస్తుందని వారు చేస్తున్న ఈ పోరాటానికి జిల్లా రాష్ట్ర నాయకత్వం కూడా బాసటగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగె వెంకట రమణ సిపిఐ మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య, షేక్ ఖాదర్ బాషా పెంచలయ్య ,లక్ష్మమ్మ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మంత్రిని కలిసిన ఉర్దూ అకాడమీ డైరెక్టర్ కలీమ్

విశాలాంధ్ర-పీలేరు: కర్ణాటక రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ మంత్రి డాక్టర్ ఎంసీ సుధాకర్ ను రాష్ట్ర ఉర్దూ అకా డమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ కలిశారు. సోమవారం కర్ణాటక రాష్ట్రం చింతామణి నియోజకవర్గం చిన్నసంద్రాలో హజరత్ మహబూబ్ షా వలి వారి ఉరుసు కార్యక్రమంలో మంత్రి సుధాకర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ కర్ణాటక మంత్రి సుధాకర్ ను కలసి ఏపీలో సీఎం జగన్ సామాజిక న్యాయాన్ని ప్రభుత్వ విధానంగా అమలు చేస్తున్న తీరు గురించి వివరించారు. అలాగే లోకసభ ప్యానెల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డిలు నియోజక వర్గ అభివృద్ధికి అందిస్తున్న సేవలు, అభివృద్ధి గురించి కర్ణాటక మంత్రి సుధాకర్ కు తెలిపారు. వాల్మీకిపురంలోని శ్రీ పట్టాభి రామస్వామి ఆలయం, షిరిడి సాయినాధుడి ఆలయాలను సందర్శించాలని మంత్రిని ఆహ్వానిం చారు. ఈ కార్యక్ర మంలో చినసంద్ర మైనారిటీ నాయకులు కౌసర్ బేగ్, హిదాయతుల్లా బేగ్, సయూద్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లి నూతన ఆర్డీఓగా హరిప్రసాద్

విశాలాంధ్ర- మదన పల్లె : మదనపల్లి నూతన ఆర్డీవో గా హరిప్రసాద్ సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఆర్డీఓగా పని చేస్తున్న ఎం ఎస్ మురళి బదిలి పై వెళ్లారు. సార్వత్రిక ఎన్నికల బదిలీల నేపథ్యంలో కర్నూలు ఆర్డీవోగా పని చేస్తున్న హరి ప్రసాద్ మదనపల్లి ఆర్డీఓ గా విధుల్లో చేరి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ హరిప్రసాద్ మీడియాతో మాట్లా డుతూ... చారిత్రిక నేపథ్యం ఉన్న మదనపల్లికి విధులు నిర్వర్తించడం గర్వంగా ఉందన్నారు.

మదనపల్లి తహసిల్దార్ గా రమాదేవి

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లె తహసీల్దార్ గా రమాదేవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా పని చేస్తున్న షేక్ మహమ్మద్ చాంద్ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భాగంగా బదిలీపై తిరుపతి రూరల్‌కు వెళ్లారు. మదనపల్లికి నూతన తహసీల్దార్‌గా అనంతపురం నుంచి బదిలి పై మదనపల్లి తహసీల్దార్ గా రమాదేవి కలెక్టర్ ఉత్తర్వుల మేరకు బాధ్యతలు స్వీకరించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామన్నారు.

పీలేరు తహసీల్దార్‌గా మహబూబ్ బాషా

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు తహసీల్దార్‌గా మహబూబ్ బాషా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండడం, ప్రభుత్వ రాయితులు అర్హులైన లబ్ధిదారులుకు అందజేయడం, ఫిర్యా దులు ఉంటే నేరుగా తమకు సంప్రదిం చాలని సమస్యలను తమ సిబ్బందిచే పరిష్కారం చేయుటకు తగు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.

వాల్మీకి బోయలను ఎస్టీలుగా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

విశాలాంధ్ర-మదనపల్లి: నాటి బ్రిటీష్ కాలం నుంచీ 1956 వరకు ఆంధ్ర రాష్ట్రం లో వాల్మీకిబోయలు కొనసాగుతుండగా రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం రెండవర్గాలుగా విభజించారు. జరిగిన అన్యాయంపై నాటి నుంచీ శాంతి యుత పోరాటాలు చేస్తున్నప్పటికీ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లం ఘించే విధంగా ఇటు రాష్ట్రం, అటు కేంద్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తు న్నాయి. కేవలం ఓటుబ్యాంకు కోసం ప్రచార ప్రలోభాలకు గురిచేస్తూ.. మోసం చేస్తూనే.. ఉన్నారు. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన సుబ్రమణ్యం కమీషన్, విభజన తర్వాత ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం సత్య పాల్ కమీషన్ నివేదికలపై వాల్మీకిబోయల ఎస్టీ రిజర్వేషన్ తీర్మానం సిఫారుసు.. ఆర్నెల్లకే వెనుక్కు వచ్చేయడం, ఆ అంశాన్ని అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ పట్టించుకోలేదు. ఒక్కసారి అవకాశం పేరుతో వైసిపీ నేత జగన్మోహన్‌రెడ్డి ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు చేపట్టిన మహా పాదయాత్రలో వాల్మీకిబోయలను ఎస్టీలుగా గుర్తిస్తామని పదేపదే హామీలు ఇచ్చారు. గత ఏడాది కితం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రా నికి సిఫారుసు చేయడం.. నేటివరకు లోకసభలో కేంద్ర భారతీ జనతాపార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టక పోవడం దారుణ మన్నారు... రాష్ట్రంలోని 25మంది వైసీపీ, టీడీపీ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి చేయక పోవడంతో వాల్మీకిబోయలు మరోసారి రాజకీయ పార్టీల నాయకుల మాటలకు మోసపోవాల్సి వస్తోందన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలలో మరోసారి వాల్మీకిబోయల ఎస్టీ రిజర్వేషన్ బిల్లుపై కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చే విధంగా చర్చించాలని డిమాండ్ చేశారు. వాల్మీకిబోయలను గిరిజన జాబితాలో అమలు చేయనిపక్షంలో త్వరలో భవిష్యత్తు కార్యాచరణ చేపడతామన్నారు.ఎన్నికల ప్రచారానికి వచ్చే రాజకీయ పార్టీలను, నాయకులను అడ్డుకుంటామని వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పొదల నరసింహులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఎస్ఎస్ నాయకులు బొగ్గిటి క్రిష్ణమూర్తి, తరిగొండ రఘు నాగినేని గోవిందు, నిమ్మనపల్లె లక్ష్మన్న, బొగ్గిటి మధుబాబు, చెన్నం శ్రీరాములు, మారే క్రిష్ణమూర్తి, అక్కులమ్మ, మణెమ్మ, వేంకటరమణ, కోటవారిపల్లి శ్రీనివాసులు, పొదల రెడ్డెప్ప, నిమ్మనపల్లె, మదనపల్లె, రామసముద్రం, బి.కొత్తకోట, తంబళ్లపల్లె, పుంగనూరు, వాల్మీకిపురం, పీలేరు నుంచీ వాల్మీకి కులపెద్దలు పాల్గొన్నారు.

కర్ణాటక రోడ్డు ప్రమాదంలో రామసముద్రం మండల వాసి మృతి

విశాలాంధ్ర-రామసముద్రం :కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా ములబాగల్ లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో సోమ వారం రామసముద్రం మండల వాసి దుర్మరణం చెందాడు. అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజక వర్గంలోని రామసముద్రం మండలం పెద్ద కురపల్లికి చెందిన సుబ్రమణ్యం తన సొంత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంలో వెళ్లాడు ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహనంలో వెళుతుండగా కారు ఢీకొని, తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగా మృతి చెందాడు. ఈ మేరకు ములబాగల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

పీలేరులో టీడీపీ గెలుపే ధ్యేయం -సురేంద్ర

విశాలాంధ్ర-పీలేరు: టీడీపీకి కంచుకోట అయిన పీలేరులో జర గనున్న సార్వత్రిక ఎన్ని కలలో పీలేరు నియో జకవర్గ టీడీపీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని అత్యాతిక భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని, టీడీపీ కార్యకర్తలు అందరు టీడీపీ గెలుపే ధ్యేయంగా సంసిద్ధంగా ఉన్నారని పీలేరు టీడీపీ క్రియాశీలక సభ్యులు, బీసీ యువనాయకుడు పోలిశెట్టి సురేంద్ర (సూరి) తమ ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు ఆంధ్ర రాష్ట్రం బాగుపడాలన్నా, సుపరిపాలనతో సంక్షేమ పథకాలు, అభిరుద్ధి చేయాలన్నా టీడీపీతోనే సాధ్యమని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు అమలు అవుతా యని తెలిపారు. ముఖ్యంగా మహిళలుకు ఆర్ టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ఉంటుందని పేర్కొన్నారు.

ఆటో డ్రైవర్లకు రికార్డులు లేకపోతే కఠిన చర్యలు - కలికిరి సిఐ

విశాలాంధ్ర-కలికిరి:స్థానిక కలికిరి మండలంలో సోమవారం ఆటో డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని, తమ ఆటోలకు సంబంధించిన రికార్డులను, డ్రైవింగ్ లైసెన్సు ను కలిగి వుండాలని, లేదంటే కఠిన చర్యలు వుంటాయని కలికిరి పోలీస్ ఇన్స్పె క్టర్ ఆర్ .మోహన్ తెలిపారు. ఆటో డ్రైవర్లు మద్యము సేవించి ఆటో లను నడుపరాదని, అధిక వేగము కూడదని, రేడియం స్టిక్కర్ లను ఆటోలకు అన్ని వైపులా ఏర్పాటు చేసుకొని, ప్రమాదములు జరుగ కుండా అన్ని జాగ్రత్తలను తీసుకోవాలని సూచించినారు. అలాగే రోడ్డు పైన ఎక్కడ పడితే అక్కడ ఆటోలను నిలపరాదని, ఇతర వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ప్రవర్తించాలని, ఆటోలో ఎక్కే ప్రయా ణీకులతో దురుసుగా ప్రవర్తించకూడదని, అనుమాని తులు ఎవరైనా తమ ఆటోలలో ప్రయాణిస్తే అట్టి వారి వివరాలను వెంటనే పోలీసులకు తెలుపాలని తెలియచేసినారు. నిబంధనలను పాటించనివారిపై కఠిన చర్యలు తీసుకొంటామని ఇన్స్పెక్టర్ అర్. మోహన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమములో ఏ.ఎస్.ఐ. మధుసూద నాచారి, హెచ్.సి. మనోహర్, కలికిరి పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

విద్యార్థి సురేష్‌కు న్యాయం జరగాలి..ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవ్ డిమాండ్

విశాలాంధ్ర-మదనపల్లి : పట్టణంలోని ఎన్ జీఆర్ కళాశాలలో చదువుతున్న సురేష్‌కి న్యాయం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థికి కళాశాల ఫీజు కట్టాలంటూ వేధింపులకు గురిచేసి కళాశాల నుంచి బయటకు వెలివేసిన కళాశాల క్లర్క్ శ్రీనివాస్ గారిపై, అదేవిధంగా కళాశాలలో తన తండ్రి ఉత్తన్నని అవమానించిన కళాశాల యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థి తండ్రి ఉత్తన్న ములకలచెరువు మండలంలోని చెప్పులు కుట్టుకుంటూ తమ జీవితాన్ని సాగించే తరుణంలోలి కళాశాల ఫీజు రెండు రోజులు గడివిస్తే చెల్లిస్తానని చెప్పడం దానిని కళాశాల యాజమాన్యం తిరస్కరించి అతనిని అవమానపరిచి అంతటితో ఆగకుండా సురేష్ ని కళాశాల నుండి వెలివేసి పరీక్షలకు అనుమతించను అని బెదిరించారని మదనపల్లి సబ్ కలెక్టర్‌కు విన్నవించారన్నారు. విద్యార్థి సురేష్ కి న్యాయం జరిగేంత వరకు పూర్తిస్థాయిలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య తోడు ఉండి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యానికి, ప్రభుత్వానికి ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లో చదువుతున్న బాధ్యుడు విద్యార్థి సురేష్, అఖిల భారత విద్యార్థి సమాఖ్య మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఓబులేసు, ఉపాధ్యక్షులు వినయ్ ములకలచెరువు సిపిఐ మండల కార్యదర్శి అంజనప్ప, నాయకుడు నిజాముద్దీన్ నాయకులు భాను ప్రకాష్, సుమన్, నాయాజ్,వీక్షిత్, సురేంద్ర, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగు పాఠశాలను సందర్శించిన ప్రేమ్ చంద్

విశాలాంధ్ర-మదనపల్లి : వెలుగు సంస్థలోని ప్రత్యేక పాఠశాల , ప్రేమ్ చంద్ చిన్నారులను, వృద్ధులను ప్రేమతో పలకరించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తరువాత డౌన్ సిండ్రోమ్ ఎలా వస్తుంది. గర్భధారణ సమయంలో తల్లి తీసుకోవాల్సిన జాగ్రత్తలు , చేసుకోవాల్సిన టెస్టులు గురించి అందరితో పంచుకున్నారు. మొదటే సమస్యను తెలుసుకొని దాన్ని అరికట్టించడం మంచిదని, లేకుంటే జీవితాంతం తల్లి దండ్రులు బాధ పడాల్సివస్తుందని తెలిపారు.ఒక బిడ్డ అంగవైకల్యంతో పుడితే ఆ ఇల్లు కానీ , తల్లి దండ్రులు కానీ ఎంత క్షోభను అనుభవిస్తారో మాటల్లో వివరించలేం అని అలంటి దివ్యాంగులకు సేవను అందిస్తున్న , సేవకు అస్సలైన నిర్వచనం కనబరుస్తున్న వెలుగు సెక్రటరీ ఎం ఉదయ్ మోహన్ రెడ్డి కృషి అమోఘమైందన్నారు.అనంతరం వెలుగు సిబ్బంది అందరూ కలసి ప్రఖ్యాత ఉపన్యాసకుడు ప్రేమ్ చంద్‌ను శాలువాతో సత్కరించి మొమెంటోను, చిన్న బహుమానాన్ని బహూకరించి సత్కరించారు. ఈ కార్యక్రమం లో సూర్య కమల, మదనపల్లె పట్టణ టూ టౌన్ రైటర్ రామ్మూర్తి, ప్రణయ్, వెలుగు సెక్రటరీ ఎం ఉదయ్ మోహన్ రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనా కుమారి, వెలుగు సిబ్బంది, చిన్నారులు, వృద్ధులు పాల్గొన్నారు

అన్వేషణ పోటీలలో మీట్స్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-మదనపల్లి :మదనపల్లె ఇన్స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి నందు చదువుతున్న విద్యార్థులు పలమనేరు సమీపంలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళా శాలలో జాతీర్య స్థాయిలో అగస్త్య, సినోప్సిస్ వారి ఆధ్వర్యం అన్వేషణ - 2024 పోటీలలో కళాశాలలో బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగానికి చెందిన రెండవ సంవత్సర విద్యార్థులు ఎస్ బజుహీర్, అనికేత్ అరుణ్ సస్పాల్ , పి అన్వార్ అలీ ఖాన్ లకు మొదటి బహుమతిగా రూ.15 వేలు నగదు బహుమతి లభిం చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను కరెస్పాండెంట్ డాక్టర్. యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి తదితరులు అభినందనలు తెలియజేశారు..

సంబేపల్లి ఎంపీడీవోగా నిర్మలా కుమారి

విశాలాంధ్ర-రాయచోటి: సంబేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నిర్మలా కుమారి సోమవారం బాధ్యతలు చేపట్టారు. సంబేపల్లిలో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న నరసింహులు పదవీ విరమణ పొందడంతో నిర్మల కుమారిని సంబేపల్లి ఎంపీడీవోగా ప్రభుత్వం నియమించింది. ఈవిడ అనంతపురం జిల్లా సింగనమల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై సంబేపల్లి మండలం ఎంపీడీవోగా నియమించబడ్డారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

శనగ పంటలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కమలాపురం : కమలాపురం మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామం సమీపంలో గల శనగ పంటలను సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ శనగ పంటలో స్యరక్షణ చర్యలు తీసుకోవాలని శనగ పంట పొలాలను సందర్శించి శనగ పంటలో తుప్పు తెగులును గమనించడం జరిగింది. తుప్పు తెగులు ఆశించిన మొక్కలకు ఆకులపైన గుండ్రని ,చిన్న గోధుమ రంగులో తుప్పు మచ్చలు ఏర్పడతాయి.తుప్పు తెగులు ఆశించడం వలన పంట కోత కు ముందుగా వచ్చేసి దిగుబడి తగ్గడం మరియు గింజ నాణ్యత తగ్గడం జరుగుతుందని తెలిపారు. తుప్పు తెగులు నివారణకు గాను ప్రోపికొనజోల్ 1 మిల్లీ లీటరు లేదా హెక్సా కొనజోల్ 2 మిల్లీ లీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. వరి పంటలో కాండంతొలుచు పురుగు మరియు ఆకు ముడత పురుగుల నివారణకు గాను కార్టాప్ హైడ్రోక్లోరైడ్ మందును రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి దస్తగిరి, గ్రామ వ్యవసాయ సహాయకులు మహేశ్వర్ రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

కాంతమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించిన సుగవాసి

విశాలాంధ్ర- రాయచోటి టౌన్: చిన్నమండెం మండలం దిగువగొట్టివీడు హరిజనవాడలో చాకిబండ అశోక్ తల్లి కాంతమ్మ గుండెపోటుతో మరణించిన విషయం తెలిసి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బొజ్జా వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ ప్రతాప్ నాయుడు,కాంట్రాక్టర్ దేవగోపాల్ నాయుడు టీడీపీ గ్రామ అధ్యక్షుడు నాగేశ్వరరావు, హనుమంతు నాయుడు,వార్డుమెంబర్ రెడ్డప్ప, వెంకటరమణ, అశోక్, పెద్ద రమణ, చిన్న రమణ,బండకింద మనోహర్,బడిశెట్టి రవి,వాకా వాసు,మన్నేరు రామాంజనేయులు,తదితరులు నివాళులు అర్పించారు.

అంజాద్ భాషపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

విశాలాంధ్ర-కడప కార్పోరేషన్ : ప్రజలకు సేవ చేయడంలో ముందుండా డిప్యూటీ సీఎం అంజాద్ భాష పై కడప టిడిపి ఇన్చార్జ్ మాధవి రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని వైసిపి మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, నగర అధ్యక్షురాలు టిపి వెంకటసుబ్బమ్మ, మరియు లు, రాజేశ్వరి లు పేర్కొన్నారు. సోమవారం డిప్యూటీ సీఎం తన సొంత కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి నాయకురాలు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడ్డారు. నగరంలో ఎటు చూసినా వైసీపీ చేసిన అభివృద్ధి కనబడుతుందని ప్రజలకు అందరికీ తెలుసు అన్నారు. రాజకీయ లబ్ధి కోసం అంజాద్ భాషపై అనవసరమైన మాటలు మాట్లాడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో రత్నకుమారి, సుశీల, తులసమ్మ, మల్లీశ్వరి, శివమ్మ, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ నందలి స్పందన హాల్లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా... జిల్లా నందలి ఐదు మంది అంధ మరియు బధిర విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ 54,000 విలువతో మొత్తం రూ.2.70 లక్షల విలువైన చదువుకోడానికి ఉపయోగపడే సాఫ్ట్వేర్ కలిగిన లాప్ టాప్ లను జిల్లా కలెక్టర్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేద ప్రజలను ఆదుకుంటుందని... అలాగే విభిన్న ప్రతిభావంతులకు కూడా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తూ అండగా నిలుస్తోందన్నారు. ల్యాప్ టాప్ లు పొందిన వారు పట్టుదలగా కృషితో బాగా చదువుకొని వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఒక్కొక్క విద్యార్థిని పరిచయం చేసుకొని... వారికి అమూల్యమైన సలహాలను అందజేశారు. తమకు ఉచితంగా లాప్ టాప్ లు అందజేసిన కలెక్టర్ కు ఈ సందర్భంగా విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ రావు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్, జిల్లా సెరికల్చర్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఆర్.వి.కృష్ణ కిషోర్ పాల్గొన్నారు.

సంక్షేమం-అభివృద్ధికి టిడిపి జనసేన చిహ్నాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సమాజంలో సంక్షేమ అభివృద్ధికి టిడిపి జనసేన పార్టీలు చిహ్నాలు అని టిడిపి నాయకులు మాజీ ఉప సర్పంచ్ నార్జాల హేమరాజ్,మాజీ ఎంపిటిసి ఇంచార్జీ బత్తిన ఆనంద్ యాదవ్ పేర్కొన్నారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజంపేట ఇంచార్జీ బత్యాల చంగల్ రాయులు, రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు రథసారధుల అధ్వర్యంలో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 9,10 వార్డులు రంగనాయకులపేటలో చంద్రబాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి టిడిపి సూపర్ సిక్స్ పథకాలను బట్టలు తోముతున్న రజకుని వద్దకు వెళ్లి ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తీసుకువచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక మార్లు విద్యుత్ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి సామాన్య పేద ప్రజానీకాన్ని నిలువు దోపిడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి దోపిడి,అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు.చంద్రబాబును ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోపెట్టడమే టిడిపి, జనసేన పార్టీల ఏకైక లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు పులెల రమేష్ బాబు, టిడిపి మండల అధ్యక్షులు కొమ్మా శివ,పట్టణ అధ్యక్షులు పోకల మణి,మైనార్టీ నాయకులు లాల్ భాష,మాజీ ఎంపిటిసి టి.మంజుల,టిఎన్ ఎస్ఎఫ్ నాయకులు కొమరాల రాజశేఖర్,కటారు అలివేలమ్మ,గెడ్డి కోటేశ్వరనాయుడు,డబ్బు హెమ్,మాజీ వార్డు సభ్యులు మస్తాన్,గోవింద్ లక్ష్మీ, ప్రత్యూష, జనసేనపార్టీ నాయకులు ఉత్తరాది శివకుమార్ తదితరులు పాల్గొని విస్తృతంగా ప్రచారం చేపట్టారు. స్థానిక ప్రజలు సాదరంగా ఆహ్వానించి స్వాగతం పలికారు.

తమ భూములకు రక్షణ కల్పించండి

విశాలాంధ్ర-కడప కార్పోరేషన్ : భూ అక్రమార్కులతో కుమ్మక్కై పేదల పట్ల దౌర్జన్యకరంగా వ్యవహరిస్తున్న బద్వేలు అర్బన్ సీఐ పై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని తమ భూములకు రక్షణ కల్పించాలని బాధితులు తుమ్మలూరు సరస్వతి మునిరత్నం లు జిల్లా ఎస్పీని కోరుతున్నారు. సోమవారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. నకిలీ డి.ఫారాలు, నకిలీ అగ్రిమెంట్లు బినామీల పేర్లతో తయారు చేసి దౌర్జన్యంగా స్థలాలను ఆక్రమించి విక్రయించి సొమ్ము చేసుకుంటున్న భూ కబ్జాదారులతో సిఐ ములాఖత్ అయ్యారన్నారు. భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాల్సిన సీఐ వారితో కుమ్మక్కై పేదల ఇళ్ల స్థలాలపై కిరాయి రౌడీలతో దాడులు చేశారన్నారు. తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేస్తే భూ కబ్జాదారులతో భాగస్వామి అయి ప్రభుత్వ ఉద్యోగి అయిన సీఐ మాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఆక్రమణదారులకు అండగా ఉంటున్నారన్నారు. మా స్థలాలను కబ్జాచేస్తూ తమ మాన ప్రాణ రక్షణ లేకుండా చేస్తున్న సీఐతోపాటు తమ ఇంటి నిర్మాణ గోడలు పగులగొట్టించిన భూ కబ్జాదారులు ఈదల నరసింహ, కొల్లు సుబ్బారెడ్డి, తండ్రితోపాటు ఇతర దౌర్జన్యకారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమతోపాటు తమ స్థలాలకు రక్షణ కల్పించాలని కోరారు.

హోంగార్డులకు ఆత్మీయ వీడ్కోలు పలికిన ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా ఎస్పీ క్రిష్ణారావు ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు పదవీ విరమణ చేస్తున్న ఇద్దరు హోంగార్డులకు ఆత్మీయ ఘన వీడ్కోలు అదనపు జిల్లా ఎస్పీ డాక్టర్ వి.బి.రాజ్ కమల్ పలికారు. కె.వి లక్ష్మమ్మ రామాపురం పోలీసు స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ పదవీవిరమణ చేస్తున్నారు. వీరు 2004న విధులలో చేరి సుమారు 20 సంవత్సరాలు పైగా పోలీసు శాఖలో సేవలను అందించారు. అదే విధంగా జాఫర్ మదనపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేస్తున్నారు. వీరు 1991 న విధులలో చేరి సుమారు 34 సంవత్సరాలు పైగా పోలీసు శాఖలో సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి. మహబూబ్ భాష, ఏఆర్ ఆర్.ఐ అడ్మిన్ పెద్దయ్య గారు, పోలీసు అధికారులు మరియు పదవి విరమణ పొందిన హోంగార్డుల కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: అన్నమయ్య జిల్లా ఎస్పీ బి.క్రిష్ణారావు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు స్పందన (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ వి.బి. రాజ్ కమల్ నిర్వహించారు. 'స్పందన' కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చట్ట ప్రకారం పరిష్కారం చూపాలని ఆయా అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా అదనపు ఎస్పీ గారు జిల్లా పోలీసు అధికారులును ఆదేశించారు. అదనపు ఎస్పీ గారు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు వారి సమస్యలను స్వయంగా అదనపు జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. అదనపు జిల్లా ఎస్పీ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలు పరిష్కరించేందుకు నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో 45 మంది ఫిర్యాది దారులు తమ తమ అభ్యర్ధనలను వ్రాత పూర్వకంగా విన్నవించుకున్నారు. అదనపు జిల్లా ఎస్పీ ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి వీడియో కాన్ఫరెన్స్ మరియు టెలి కాన్ఫరెన్స్‌లో వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. 'స్పందన' కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవల సిందిగ, ఫిర్యాది దారులకు చట్ట పరిధిలో సత్వర న్యాయం అందించవలసిందిగా, తీసుకున్న చర్యల నివేదికను ఎప్పటికప్పుడు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందించవలసిందిగా అదనపు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.

జోరు పెంచిన జనసేన : యల్లటూరు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలంలో జనంలో జనసేన సుండుపల్లె మండలంలో "జనంలో జనసేన" కార్యక్రమం జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు సుండుపల్లెలో మండల కేంద్రంలో జనసేన జోరు పెంచారు. జనసైనికులు ఇంటింటికి, షాపుల దగ్గరకి వెళ్లి ప్రచారం చేసి పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ఎన్నికల గుర్తుగాజు గ్లాస్ ను వివరించి కరపత్రాలను పంచడం జరిగింది. ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఒంటేరు రాజా, మాజీ సర్పంచ్ సమ్మెట శివ ప్రసాద్,కత్తి రమేష్, షరీఫ్, శీను రాజు, గణేష్ శంకర్ రాజు, శీను, సంతోష్, గని, రమణ,హరి, అంజి నంద్యాల నాగరాజా,సలీమ్, సురేష్,మనోహర,అబ్దుల్లా, శంకర్, హరీష్, నాగరాజా, నారాయణ, నాగార్జున, వెంకటసుబ్బయ్య, చంద్రశేఖర్, వెంకటనారాయణ, మదన కుమార్, సురేష్, మంజునాథ, రామయ్య, సాయి ప్రతాప్, స్వామి, రెడ్డి మస్తాన్, అనిల్ కుమార్. గణేష్, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, కడవకూటి సుధాకర్, రాజేష్ వర్మ, కె.ఆర్, శింగమల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయానికి డోకాలేదు: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: రాబోవు ఎన్నికల్లో పులివెందుల నుంచి టీడీపీ విజయానికి ఎలాంటి డోకాలేదని ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ రవి స్పష్టంచేశారు. పులివెందుల పట్టణంలో సోమవారం క్రిస్టియన్‌కాలనీ, రోటరీపురం ప్రాంతాలల్లో నిర్వహించిన బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. టీడీపీ మేనిఫెస్టో అంశాలను ఆయన ఇంటింటికి వివరించారు. ఈ సందర్భంగా విచ్చేసిన బిటెక్ రవి, ఆ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం బిటెక్ రవి మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలు తమకు కలిసొస్తాయంటారు. ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అట్టర్‌ఫ్లాప్ అయ్యాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేక ఉందన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు, వ్యాపారులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇలా అన్ని వర్గాల ప్రజలు జగన్ పాలనపై విరుచుకుపడుతున్నారన్నారు. ముత్తంమీద పాలనలో జగన్ విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా రాబోవు ఎన్నికల్లో టీడీపీ-జనసేన అభ్యర్థులు ఘన విజయం సాధించి అధికారం చేపడతారని ఆయన ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వెంటే ఉంటాం..!

- తమ డిమాండ్లకు అంగీకారం
- స్పష్టం చేసిన అసమ్మతి కౌన్సిలర్లు

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: పురపాలిక యంత్రాంగం పనితీరు, అవినీతిపై ధ్వజమెత్తి రాజీనామా వరకు వెళ్లిన సభ్యులు ఎమ్మెల్యేతో భేటీ అనంతరం పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ తాము ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వెంట నడుస్తామని ఆయనతో జరిపిన చర్చలు సఫలం అయ్యాయని వెల్లడించారు. తమ డిమాండ్లను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పురపాలిక అధికారులను పిలిపించి మాట్లాడడం జరిగిందని వారు వివరించారు. దీంతో తాము రాజీనామా నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు స్పష్టం చేశారు. తమకు అన్నివిధాలుగా న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు. అనంతరం చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యవహారం తమ పార్టీ అంతర్గత విషయమని తేలికగా కొట్టేశారు. వారందరికి న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని స్పష్టతనిచ్చారు. సమావేశంలో వైస్ చైర్మన్ వర్రా చంద్రకళ, కౌన్సిలర్లు భాస్కర్, థెరీసా, మహ్మద్ ఆలీ, నాయకులు మోపూరి ప్రశాంత్, వర్రా డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

అంజన్న ఆదాయం రూ. 16.05లక్షలు

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో వెలసిన ఆంజనేయస్వామి ఆదాయం రూ. 14.05లక్షలు వచ్చినట్లు ఈవో ముకుందరెడ్డి తెలిపారు. గండిక్షేత్రంలో సోమవారం హుండీని లెక్కించామన్నారు. 66రోజులకు సంబంధించి రూ. 14,05,372లు అలాగే 8గ్రాముల 200మిల్లీ గ్రాముల బంగారం, 520 గ్రాముల 340 గ్రాముల వెండి కానుకలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో చైర్మన్ కావలి కృష్ణతేజ, పాలక మండలి సభ్యులు, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టరు జనార్దన్, ప్రధాన అర్చకులు కేసరి, ఏపీజీబీ మేనేజరు అశోక్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశాల పెండింగ్ అలవెన్సులు తక్షణం చెల్లించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఇవ్వవలసిన పెండింగ్ అలవెన్స్ మొత్తాలను తక్షణం చెల్లించాలని ఏపీ ఆశా వర్కర్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి.వేణుగోపాల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యు. మరియమ్మ కే.కల్పన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి. శాంతమ్మ కోశాధికారి సి. అమ్ములు డిమాండ్ చేశారు. సోమవారం కడప కలెక్టరేట్లో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్‌కి వినతి పత్రం ఇచ్చిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 2019లో వైఎస్ఆర్సీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆశాలకు గౌరవ వేతనం పదివేల వేతనం ఇవ్వడం జరిగిందని అప్పటినుండి ఆశాలు చేస్తున్న లెప్రసీ, మలేరియా ,టిబి ,ట్యూబెక్టమీ అలవెన్సులు ఏవి కూడా ఇవ్వకుండా నిలిపివేయడం జరిగిందని ఇది చాలా దారుణం అన్నారు. కరోనా కాలంలో ఆశా కార్యకర్తలు చేసిన కృషికి ఫలితంగా ప్రతినెలా వెయ్యి రూపాయలు అదనపు అలవెన్స్ ఆరు నెలల పాటు ఇస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కరోన సమయంలోప్రకటించినదని తెలిపారు. కరోనా కాలం పూర్తయినా ఇంతవరకు కరోనా అలవెన్స్ 6 వేలు ఇవ్వలేదని తెలిపారు. ఆశాల అలవెన్స్ విడుదల చేయాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వగా ఏ ఒక్క అలవెన్స్ పెండింగ్లో లేదని ఎప్పటికప్పుడు అలవెన్స్ లన్నీ విడుదల చేశామని అధికారులు తెలిపి ఉన్నారని తెలిపారు కానీ ఆశాలకు అలవెన్స్ మొత్తాలు జమ కాలేదని ఎక్కడికి పోయాయో తెలపాలని కోరారు.ఆశాలు 18 సంవత్సరా లుగా ఎలాంటి సెలవులు లేకుండా 365 రోజులు 24 గంటలు పనిచేసేటువంటి పరిస్థితి ఉన్నదని బంధువులు ఎవరైనా చనిపోయిన సెలవులు ఇవ్వడం లేదని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందని తెలిపారు ఆశాలకు సెలవులు ఉన్నాయా లేవా అని ప్రశ్నించారు ఆశాలకు సెలవులు మంజూరు చేయాలని నాలుగున్నర సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న అలవెన్స్ మొత్తాలను తక్షణం విడుదల చేపించాలని జాయింట్ కలెక్టర్‌కి విన్నవించటం జరిగినది. జాయింట్ కలెక్టర్ స్పందించి ఆశాల అలవెన్సులు సెలవులపైన స్పష్టమైన సమాచారం తీసుకొని సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. స్పందన కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మంజులవాణి, కమలాపురం ఏరియా కార్యదర్శి సుధారాణి పాల్గొన్నారు.

రామరాజ్యం రావాలంటే చంద్రబాబు రావాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రామరాజ్యం కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డప్ప గారి మాధవి సోమవారం 11వ డివిజన్లో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ప్రజలకు ఆమె సూచించారు. ఇంటింటికి తిరిగి మహిళలకు టిడిపి మేనిఫెస్టో పథకాల కరపత్రాలను అందించి, వాటి లబ్ధిని తెలియపరచి, టిడిపి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు అవుతాయని చెప్పారు. ఈ ప్రభుత్వ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, అభివృద్ధిని నిర్వీర్యం చేసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అధోగతి పాలు చేసిందని ఆమె మండిపడ్డారు. యువతకు ఉద్యోగాలు రాక పోరుగు రాష్ట్రాల్లో చాలి, చాలని జీవితాలకు పని చేస్తూ అష్ట కష్టాలు పడుతున్నారని, దానికి కారణం ప్రభుత్వం కాదా అని ఆమె నిలదీశారు. ప్రతి ఏడాది జాబు క్యాలెండర్ విడుదల చేసి యువతకు ఉద్యోగాలు ఇస్తామని జగన్ ప్రభుత్వం మోసం చేసింది యువత, నిరుద్యోగులు గుర్తు ఎరగాలని ప్రభుత్వ తీరును ఆమె గుర్తు చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని లోకేష్ యువతకు హామీ ఇచ్చారని ఆమె చెప్పారు. రాబోవు ఎన్నికల్లో చంద్రబాబుకు పట్టం కట్టాలని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, పల్లా రాము డివిజన్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కడప నందు గుడ్ సమ్మరీటన్ లాస్ మీద అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఉప రవాణా కమిషనర్ మీరా ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితులను దగ్గరలో ఉన్న హాస్పటల్ కు స్వచ్ఛందంగా చేర్చే గుడ్ సమ్మరీ టెన్స్ కు రక్షణ కల్పించడానికి మోటార్ వాహనాలు చట్టం 1988లో సెక్షన్ 184ఎ మరియు సెంట్రల్ మోటార్ వెహికల్స్ రూల్స్ 1989 లో రూల్ 168 మరియు రూల్ 169 చేర్చినారని, ఈ సెక్షన్ రూల్స్ ద్వారా గుడ్ సమరిటిన్ పూర్తి రక్షణ ఉంటుందని, ప్రమాద బాధితులను దగ్గరలో ఉన్న హాస్పిటల్ కి చేర్చి వారు వెళ్లిపోవచ్చునని వారు ఏ విధమైన మెడికల్ బిల్లులు గాని ఫీజులు గాని చెల్లించవలసిన అవసరం లేదని హాస్పటల్ వద్ద నిరీక్షించవలసిన అవసరం కూడా లేదని ఏ విధమైన పోలీస్ కేసులో ఉండవని తెలియపరిచారు. వారి వివరాలు కూడా వారి అనుమతితో తప్ప నమోదు చేయబడవని అన్నారు అంతేకాకుండా వారిని ప్రోత్సహించడానికి ఒక్కొక్క యాక్సిడెంట్ కు గుడ్ సమరిటన్‌కు ఐదు వేల రూపాయల నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రం అందిస్తారని.. ఒకవేళ ఒక యాక్సిడెంట్ లో సాయం చేసిన తర్వాత గుడ్ సమరిటన్స్ ఒక్కరి కంటే ఎక్కువ మంది ఉంటే అందరికీ 5000 రూపాయలు సమానంగా పంచ బడుతుందని, ప్రశంసా పత్రం విడివిడిగా ఒక్కొక్కరికి ఇవ్వబడుతుందని తెలిపారు. మరియు సంవత్సర మొత్తం కాలంలో దేశవ్యాప్తంగా ఎక్కువ యాక్సిడెంట్స్‌లో సాయం చేసిన గుడ్ సమరిటిన్ లకు ఒకటి రెండు మూడు బహుమతులు లక్ష రూపాయలు నగదు బహుమతి ప్రశంసా పత్రం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని అవి తీసుకొనేందుకు ఢిల్లీ వెళ్లి రావడానికి ఖర్చు కూడా ప్రభుత్వ భరిస్తుందని తెలిపారు. హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ రమాదేవి గారు మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటించాలని అన్నారు డిప్యూటీ సూపరింటెంట్ డాక్టర్ సునీల్ రెడ్డి మాట్లాడుతూ టూ వీలర్‌పై వెళ్లేవాళ్లు హెల్మెట్ ధరించాలని కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ ధరించాలని అధిక వేగంతో వాహనాలు నడపరాదని మద్యం మత్తులో వాహనాలు నడపరాదని భద్రత నియమాలన్నీ పాటించాలని అన్నారు. డాక్టర్ సునీల్ మాట్లాడుతూ ప్రజలందరూ అవయవదానాలు చేసి మరణంలో కూడా జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ హెచ్ఓడిలు డాక్టర్లు మేడ్మోలు తదితర సిబ్బంది ట్రాఫిక్ సీఐ సీతారామిరెడ్డి మోటార్ వాహనాల తనిఖీ అధికారులు విజయభాస్కర్, ప్రసాద్ మరియు రోడ్ సేఫ్టీ ఎన్జీవో రమణ మొదలైన వారు పాల్గొన్నారు.

నూతన డిఐజిని కలిసిన జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

విశాలాంధ్ర-కడప: కర్నూలు రేంజ్ నూతన డి.ఐ.జి గా సోమవారం బాధ్య తలు చేపట్టిన సి. హెచ్. విజయ రావు ఐ.పి.ఎస్‌ని కర్నూలు నగరంలోని డి.ఐ.జి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందచేశారు.

సింగంకు అవార్డు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: ఎర్రగుంట్ల పురపాలికకు చెందిన సింగం మహేష్‌రెడ్డికి యాక్షన్ హీరోగా ఇప్మా ఫిల్మ్ అవార్డు దక్కింది. 2020 నుండి 2024 వరకు విడుదలైన సినిమాలకు సంబం ధించి ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసి యేషన్ 302 సినిమాలో నటిం చిన సింగం మహేష్‌కు యాక్షన్ హీరోగా ఈ అవార్డు దక్కింది. తిరుపతి మహతీ ఆడిటోరియంలో జరిగిన అవా ర్డుల పంపిణీ వేడుకలో మహేష్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు చిత్రాలతో పాటు దేశంలోని అన్ని భాషల చిత్రాల కు కూడా అవార్డులను అందజేశారు. మహేష్‌కు అరుదైన గౌరవం దక్కడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జగనన్నా పక్కా గృహాలు రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని 14సచివాలయా లలో గ్రామాల వారీగా జగనన్నా పక్కా గృహాలు రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని సచివాలయం, రెవెన్యూ సిబ్బందికి మండల అభివృద్ధి అధికారి శివ మల్లేశ్వరప్ప పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లె, తోట్లపల్లె సచివాలయం పరిధిలోని సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ప్రతి సచివాలయాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్నా సంపూర్ణ గృహాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇచ్చిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ సిబ్బంది హౌసింగ్ గృహాలు రిజిస్ట్రేషన్ డేటాను ఏ రోజుకు ఆ రోజు పూర్తి చేయాలని, బ్రహ్మంగారి మఠం మండల సర్వేలో వెనుకంజలో ఉందని అధికారులు సర్వే డేటాను వేగవంతం చేయాలని కార్యదర్శులకు, రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో తోట్లపల్లె సర్పంచ్ రాయపురెడ్డి లక్ష్మిదేవి, డిప్యూటి తహసీల్దార్ సాంబశివారెడ్డి, కార్యదర్శులు ప్రభాకర్ రావు, వెంకటరమణ, రామజ్యోతి, వీఆర్వోలు కాశిరెడ్డి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.